# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 6 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 8






## గ్రామాభివృద్ధిపై సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి

▪ జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ▪ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, పన్నుల వసూలు, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి




మిగతా 2లో

## సంపూర్ణ అక్షరాస్యతే అక్షరాంధ్ర లక్ష్యం

○ ఈ ఏడాది 1,25,578 మందిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం ○ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



మిగతా 2లో

**అనంతపురం, ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అక్షరాంధ్ర" కార్యక్రమంద్వారాజిల్లాలోని నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని మున్నా నగర్‌లో గల వయోజన విద్యా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్‌సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతవిద్యా సంవత్సరంలో జిల్లాలో మొత్తం 1,25,578 మందిని అక్షరాస్యులుగామార్చడమేలక్ష్యంగా ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. డిఆర్డీఏ, డ్వామా, మెప్మా శాఖల ద్వారా వాలంటరీటీచర్లను,అభ్యసకులను గుర్తించి, వారికి భోదనాభ్యసన ప్రక్రియను అందిస్తున్నట్లు ఆయన వివరించారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మెప్మా పరిధిలోని స్వయం సహాయక బృందాల సభ్యుల్లో 37,500 మందిని, డీఆర్‌డీఏ ద్వారా 62,500 మందిని, ఉపాధి హామీ పథకం పరిధిలో 25,000 మంది వేజ్ సీకర్స్ ను అక్షరాంధ్ర కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు మొత్తం 100 గంటలపాటు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం (కూడికలు, తీసివేతలు)పై భోదనఅభ్యసన ప్రక్రియ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను ప్రభుత్వం గుర్తించిన వాలంటరీ టీచర్ల ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం అవసరమైన

# వామ్మో ఏం తెలివి?







✦ వాడేది కర్ణాటక బిల్లు మాత్రం ఏపీ వాహనానికి
✦ తిరగని కారుకు రూ, 2.40 లక్షల స్వాహాకు రంగం సిద్ధం
✦ ఆ శాఖ ఉన్నతాధికారి దిగజారుడు పై ఘాటు విమర్శలు
✦ విజి"లెన్స్ పెడితే ఆ ఈఈ ఇంటి గుట్టు రట్టే

*అనంతపురం జిల్లాలోని జల వనరుల శాఖ కార్యనిర్వహక సాంకేతిక అధికారిణి తెలివి కాదు అతి తెలివి తేటలు మితిమీరుతున్నాయి. ఆమెకు ఆ శాఖ విభాగం పై పరిజ్ఞానం లేదట , కార్యాలయాన్ని అడ్డం చేసుకొని దొంగ బిల్లులు పెట్టుకోవడంలో మాత్రం అతి జ్ఞానం ఉందనీ సొంత కార్యాలయంలోని పలువురు సిబ్బంది నోటికి పని పెట్టడం జరుగుతుంది. అందుకు ఉదాహరణ లేకపోలేదు. నిన్నటి రోజు మనం దినపత్రిక శశి నువ్వు సూపరమ్మా అంటూ ఓ కథనాన్ని ప్రచురించాము. తిరిగేది కర్ణాటక వాహనం బిల్లు మాత్రం ఏపీ వాహనానికి అంటూ విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు కథనాన్ని ప్రచురించాము.*

**అనంతపురం, ఫిబ్రవరి 5 మనంన్యూస్:**
అయితే అక్కడి అవినీతి తీగలాగితే కార్యాలయం డొంక మొత్తం కదులుతుంది ఇలా.. ఆమె కార్యాలయం నిమిత్తం ఎక్కడికి పర్యటనకుపోదు,ఎక్కడాపెద్దగా తిరిగిన దాఖలు లేవు. అయినా వాహనంలో తిరిగినట్లుగా వాహనాన్ని ఉపయోగించినట్లుగా కార్యాలయం లోపల కర్ణాటక వాహనాన్ని

మిగతా 2లో






Hire Jeep Bill in favour of Sri A Roshan Zameer ATP for the month from 06-2025 t
2025-2310893

Hire Jeep Bill in favour of Sri S Anwar Basha ATP for the month from 04-2025 to
2025-2314172

Hire Jeep Bill in favour of Sri D Lakshmi Narayana ATP for the month from 04-202
2025-2300096

Hire jeep bill in favour of Sri A Damodar ATP for the month from 04-2025 to 11-2
2025-2201068

Hire jeep bill in favour of Sri S Anwar Basha ATP for the month form 06-2025 to
2025-2309994

Hire Jeep Bill in favour of Smt Yaswanthi ATP for the month from 04-2025 to 11-
2025-2300392

Hire jeep bill in favour of Smt G Eswaremma ATP for the month from 04-2025 to 11
2025-2201462

Hire jeep bill in favour of Sri S Anwar Basha ATP for the month form 06-2025 to

ఇదిగో రోషన్ జమీర్ పేరు మీద పెట్టుకున్న కారు బిల్లులు...ఏకంగా రూ,2.40 లక్షలు 8నెలల బిల్లు ఇలా

## పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఇష్టారాజ్యం!





From,
Sri B. Mohammed Rasool, M.Tech., M.I.E.,
Deputy Executive Engineer,
PRI Sub-Division, Uravakonda.

To,
The Medical Officer
PHC – Palthuru,
Vidapanakal Mandal.

Respected Sir,

Sub:- PRED - Vidapanakal Mandal Palthuru Village - Construction of Village Health Center of palthuru - Site not available in the village - Request to allot site in the PHC premises public convenience - Regarding.

Ref:- RC No:2905849/HWC/NHM/2024 Dated:03-10-2025 of the commissioner of health and family welfare mission Director National health mission, Govt of AP Mandalagiri.

<><><>

I inform that, the work construction of village health clink on palthuru-1 sanctioned vide reference cited with an Est. cost of Rs: 36.00 lakhs under 15th finance grant.

But, As the suitable site is not available within the village and for the public convenience and on request of village people site was please be allowed for the construction of the village health clinic

This is submitted for favor of allotting the site in the PHC Premises and further necessary action to complete the work without any delay.

Thanking you Sir,

Yours faithfully,

Deputy Executive Engineer,
PRI Sub-Division, Uravakodna.

Copy Submitted to the Executive Engineer, PRI Division, and Ananthapuramu for favor of information.
Copy Submitted to the District Medical and Health Officer, Ananthapuramu Ananthapuramu District.
Copy Submitted to the Superintending Engineer, PR Department, and Anantapuramu for favor of information.

**విడపనకల్లు ఫిబ్రవరి 05 మనం న్యూస్ :**
ప్రభుత్వ లక్ష్యం ఒకటి.. అధికారుల చర్యలు మరొకటి. ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ సదాశయం, క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం మరియు అబద్ధపు నివేదికల వల్ల పక్కదారి పడుతోంది.మండలంలోని పాల్తూరు గ్రామంలో నిర్మించాల్సిన 'విలేజ్ హెల్త్ క్లినిక్' వ్యవహారం

- ' విలేజ్ హెల్త్ క్లినిక్ ' నిర్మాణంలో ఇంజనీర్ 'సొంత ప్లాన్'.. పంచాయతీ తీర్మానం ఏది?
- గ్రామంలో స్థలం ఉన్నా 'లేదంటూ' పచ్చి అబద్ధం
- సర్వే లేదు..రికార్డులు చూడలేదు.. 'ఎవరో' చెబితే స్థలం లేనట్టేనా?
- ఊరికి దూరంగా సబ్-సెంటర్ నిర్మిస్తే అది ప్రజల కోసమా? అధికారుల సౌలభ్యం కోసమా?
- సర్పంచ్, పంచాయతీకే తెలియకుండా రహస్యంగా నిర్మాణ పనులు
- పంచాయతీ అనుమతి మాకు అక్కర్లేదు" - ఇంజనీర్

మిగతా 2లో

## ఖాళీ చేతులతో వెళ్తారు... ప్లాస్టిక్ భూతాన్ని తెస్తారు...!



➲ సమస్త ప్రాణకోటి ఆరోగ్యంపైనా ప్రభావం..
➲ శాశ్వత నియంత్రణ ఏదీ...?
➲ అధికారి మాటలు నీటి మీద బుడగలు...
➲ ప్లాస్టిక్ విక్రాయించే వారితో మునిసిపల్అధికారులు కుమ్మక్కు అని ఆరోపణలు..

**ధర్మవరంఅర్బన్, ఫిబ్రవరి 5,మనం న్యూస్ :**
ఇప్పటికే ప్లాస్టిక్ కవరు మనిషితో కలిసి జీవిస్తూ.. జీవం తీస్తోంది. ఇంటి నుంచి ఖాళీ చేతులతో వెళ్లి.. ప్లాస్టిక్ సంచుల్లో వస్తువులు, పదార్ధాలు, ఆహారం వంటివి తీసుకెళు తున్నారు. దీని వల్ల రోజు రోజుకు పర్యావరణాన్నికి హాని కలగడంతో పాటు సమస్త ప్రాణకోటి ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుంది. దీంతో వీటి నియంత్రణకు పలుమార్లు యంత్రాంగం కృషి చేసినా.. తాత్కాలిక ఫలితాలే కనిపించాయి.. శాశ్వత నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ సారి కూడా నిబంధనలు కఠినతరం చేసి, కట్టడి చేస్తారా.. లేక ప్రచార ఆర్భాటంగా మిగిలిస్తారా



మిగతా 2లో

# గ్రామాభివృద్ధిపై సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి

**పుట్టపర్తి ఫిబ్రవరి 5 మనంన్యూస్** : యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ప్రజల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కమిషనర్ లహరి పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో పన్నుల వసూలుపై రెగ్యులర్ సమీక్షలు నిర్వహించాలని తెలిపారు.గ్రామాల్లో చేపడుతున్న శానిటేషన్ పనుల్లో నాణ్యత ఉండాలని, గ్రామాల అభివృద్ధి బాధ్యత పంచాయతీ రాజ్ శాఖపై ఉందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా అధికారులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు.రాబోయే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.సమావేశం అనంతరం జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పంచాయతీ రాజ్ సిబ్బందికి అడిషనల్ కమిషనర్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓసమత, కదిరి,పెనుకొండ, పుట్టపర్తి, ధర్మవరం డి డి ఓ లు,పెనుకొండ, ధర్మవరం డివిల్పిఓ లు జిల్లాలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు,డి వై ఎంపీడీవో లు , పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు



# ఖాళీ చేతులతో వెళ్తారు... ప్లాస్టిక్ భూతాన్ని తెస్తారు...!

అనేది వేచి చూడాలి.ధర్మవరం పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ చేస్తామని.. పురపాలక యంత్రాంగం కఠిన నిబంధనలు అమలు చేయనుంది. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం.. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులు, ఇతర వస్తువుల వినియోగం, అమ్మకం చేస్తే చర్యలు చేపట్టతామని పాలకులు, అధికారులు చెప్పుతారు. కానీ కార్యరూపంలో మాటలు నీటి మీద బుడగలగా ఉన్నాయి. ప్లాస్టిక్ నిలువ గోదాముల్లో మున్సిపల్ అధికారులు ముమ్మరంగా దాడులు చేసి పట్టుకొని మామ అనిపించుకుని వదిలేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియంత్రించాల్సిన అధికారులే ఉదాసీనతగా వ్యవహరిస్తే ప్లాస్టిక్ భూతాన్ని అరికట్టడం సాధ్యం ఎలా అవుతుందని పట్టణ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. పట్టణంలో వాణిజ్యసముదాయాలు సుమారు 3000 పైగా, చిరు వ్యాపారాలు 2000 పైగా, రోజు 200 మందికి పైగా ఉన్నాయి. వీరందరూ కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని వినియోగిస్తున్నారు.

ఆహారం.. విషతుల్యం..ఆహార ప్లేట్లు, గ్లాసులు, ఇయర్ బడ్స్, ప్యాకింగ్, ఐస్క్రీం పుల్లలు, చెంచాలు, సిగరెట్ ప్యాక్ కవర్లు, వక్క చీటీలు, ఆహార పదార్థాల ప్యాకెట్లు, ట్రేలు, ఫ్లెక్సీలు, డెక రేషన్ సామగ్రి తదితరాలుంటున్నాయి. ఇందులో ఆహార




పదార్థాలు బేకరి, భోజనం, ఆల్పాహారం, పాస్ట్ ఫుడ్, టీ, కాఫీ వంటివి సైతం ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. ఇది తెలియకుండా మన శరీరంలోకి కలసి అనారోగ్యంగా మార్చుతుంది.ప్లాస్టిక్ భూతం..బంధించేద్దాం

నియంత్రణ చర్యలు చేపట్టక పోతే నష్టాలు...సూక్ష్మ ప్లాస్టిక్ పదార్థాలు చేరిపోతున్నాయి. క్యాన్సర్, గుండె, ఊపిరితి త్తులు, చర్మ సంబంధ వ్యాధులు, హార్మోన్లలో సమతుల్యత లోపించడం, క్యాన్సర్లు, ఇన్ఫెర్టిలిటీ,ఏడీహెచ్ఎ,వ్యాధులు సంభవిస్తున్నాయి.

టన్నుల్లో వ్యాపారం.. పట్టుకోండి చూద్దాం... పట్టణంలో వందకు పైగా దుకా ణాల్లో వీటి అమ్మకాలు సాగుతు న్నాయి. రోజు ఒక్కో దుకాణం 30 కిలోల వరకు అమ్మకాలు సాగుతు న్నాయి. ఈ లెక్కన రోజు సరాసరి ప్లాస్టిక్ కవర్లో ఆహార పదార్థాలు తీసుకెళ్తూ.. 2-3 వేల కిలోల వ్యాపారం సాగుతోంది. డివిజన్ కేంద్రం కావడంతో చుట్టూ ఉన్న వివిధ మండలాలు, గ్రామాల వారు సైతం ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఓ వైపు సంబంధిత అధికారులు దాడులు చేసి సీజ్ చేసి, జరిమా నాలు విధిస్తున్న.. కొందరిలో మార్పు రావడం లేదు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి గుట్టుగా తెప్పించి, అమ్మ కాలు సాగిస్తున్నారు. మరోవైపు ప్రత్యామ్నాయ సంచుల ఉత్పత్తి, వినియోగంపై పాలకులు దృష్టి సారించడం లేదు. డిమాండ్కు తగ్గట్లు గుడ్డ సంచులు, జనపనార.. తదితర వాటితో చేసిన సంచులను వినియోగం లోకితెచ్చేలాప్రోత్స హిస్తే.. ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్నుపూర్తిగావదిలేసుకునే ఆలోచన చేస్తున్నారు.

వీధి వ్యాపారులకు జరిమానా...మొదటి సారి పట్టుబడితే రూ.2500 జరిమానా, ప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం, రెండో సారి రూ.5 వేలు జరిమానా ప్లాస్టిక్ స్వాధీనం చేసుకొని అమ్మకాలు నిలిపివేయడం.

దుకాణాలు, సంస్థలు, వాణిజ్య సముదాయాలకు... మొదటి సారి రూ.20 వేలు జరిమానా, ప్లాస్టిక్ వస్తువులస్వాధీనం,రెండోసారిరూ.40 వేల జరిమానా విధించడంతోపాటుప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం తో పాటు ట్రేడ్, ఇతర లైసెన్సులు రద్దు చేయడం ప్రాసిక్యూ షన్ చేయడం వంటివి చేస్తారు.

# వామ్మో ఏం తెలివి?

చూపుతూ బిల్లు మాత్రం ఏమాత్రం తిరగని ఏపీ కారుకు తెగ పెట్టేస్తూ వేలు కాదు రెండు వేలు కాదు ఏకంగా 8 నెలలకు నెలకు 30 వేల చొప్పున రూ, 2.40 లక్షలు డ్రా చేసేందుకు ట్రెజరీ వైపుగా ఫైలు ముందుకు నడిపినట్లు తెలిసింది. అయితే ఈ ఈఈ అధికారిణి అతి తెలివితేటలు చూసి సొంత కార్యాలయ సిబ్బందే ఘాటుగా విమర్శిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి ఆ శాఖలో పెడుతున్న ఇలాంటి దొంగ బిల్లులను కట్టడి చేయాలని కోరుతున్నారు.

# పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఇష్టారాజ్యం!

ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గ్రామ నడిబొడ్డున నిర్మించాల్సిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని, ఎక్కడో ఊరికి దూరంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో కట్టడం వెనుక ఉన్న అసలు మతలబు ఏమిటని గ్రామస్తులు నిలదీస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను ప్రజల ముంగిటకే చేర్చాలనే లక్ష్యంతో ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో 'విలేజ్ హెల్త్ క్లినిక్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల' నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ బృహత్తర ప్రాజెక్టులో భాగంగా పాల్తూరు గ్రామంలో అత్యాధునిక సబ్-సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 36 లక్షల నిధులను మంజూరు చేసింది. స్థానికులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ భవనం ఎంతగానో దోహదపడాల్సి ఉంది.నిబంధనల ప్రకారం ఈ భవనాన్ని ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మించాలి. గ్రామంలో భవన నిర్మాణానికి సరిపడా ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ, సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీర్ మాత్రం "గ్రామంలో స్థలం ఎక్కడా లేదు" అంటూ ఒక పచ్చి అబద్ధాన్ని నివేదికలో పొందుపరిచి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించడం గమనార్హం.స్థానిక సంస్థల అధికారాలను గౌరవించాల్సిన అధికారులు, కనీసం గ్రామ సర్పంచ్కు లేదా పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇవ్వకుండానే ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం విమర్శలకు తావిస్తోంది. గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా, ఊరికి దూరంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణాన్ని ఎంచుకోవడం వెనుక అధికారుల బద్ధకం స్పష్టంగా కనిపిస్తోంది. స్థల సేకరణ కోసం శ్రమించడం ఇష్టం లేక, ఇప్పటికే ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణాన్ని వాడుకోవాలని చూడటం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది.సబ్-సెంటర్ ఉద్దేశమే గ్రామంలోని గర్భిణీలకు, బాలింతలకు, వృద్ధులకు అందుబాటులో ఉండటం. ఇప్పటికే ఊరికి దూరంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లలేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు సబ్-సెంటర్ను కూడా అక్కడే కడితే అది ఎవరి కోసం? అర కిలోమీటరు దూరం కూడా వెళ్లలేని స్థితిలో ఉండే రోగులు, ప్రజలు సాధారణ జ్వరం వచ్చినా కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించాల్సి వస్తుంది. గ్రామ పంచాయతీల అధికారాలను అధికారులు హరిస్తున్నారు. స్థానిక స్వపరిపాలన స్ఫూర్తిని దెబ్బతీస్తూ, పంచాయతీ తీర్మానం లేకుండానే అభివృద్ధి పనుల పేరిట అక్రమ నిర్మాణాలకు తెరలేపుతున్నారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పరిధిలో ఏ అభివృద్ధి పని జరగాలన్నా గ్రామసభ ఆమోదంతో పాటు, స్థానిక పంచాయతీ తీర్మానం తప్పనిసరి. కానీ, క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు సర్పంచ్ను, పంచాయతీ పాలకవర్గాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. తమకు అనుకూలమైన చోట, ప్రజలకు అందుబాటులో లేని ప్రాంతాల్లో నిర్మాణాలకు పూనుకోవడంపై గ్రామస్తుల నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.వెంటనే ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలి. రెవెన్యూ అధికారుల సమక్షంలో గ్రామంలో ఉన్న స్థలాన్ని సర్వే చేయించి, ప్రజలకు అందుబాటులో ఉండేలా గ్రామంలోనే సబ్-సెంటర్ నిర్మించాలి. స్థానిక సర్పంచ్ను, పంచాయతీని సంప్రదించకుండా, తప్పుడు నివేదికలతో ప్రజా ధనాన్ని వృధా చేస్తున్న సదరు ఇంజనీర్పై జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. వెంటనే ఈ నిర్మాణాన్ని నిలిపివేసి, గ్రామసభ నిర్వహించి ప్రజలకు నచ్చిన చోట, వారికి అందుబాటులో ఉండేలా సబ్ సెంటర్ నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.రెవెన్యూ రికార్డులు పక్కన పెట్టి.. 'వీధి కబుర్లు' నమ్మి! ఈ విషయమై ' మనం న్యూస్' పంచాయతీ రాజ్ ఇంజనీర్ను వివరణ కోరగా, ఆయన అత్యంత బాధ్యతారాహిత్యంగా సమాధానమిచ్చారు. "సబ్ సెంటర్ నిర్మాణానికి గ్రామ పంచాయతీ నుండి మాకు ఎటువంటి అనుమతులు అవసరం లేదు. మేము ఎప్పుడూ వారి పర్మిషన్ తీసుకోము" అని తెగేసి చెప్పారు. రాజ్యాంగం కల్పించిన పంచాయతీరాజ్ అధికారాలనే సవాల్ చేస్తూ ఆయన మాట్లాడటం గమనార్హం. గ్రామంలో స్థలం కొరత ఉందని ఎలా నిర్ధారించారని ప్రశ్నించగా.. ఆయన మరో వింత సమాధానం ఇచ్చారు. "నేను గ్రామానికి వెళ్ళినప్పుడు అక్కడ ఎవరో స్థానికులను అడిగితే స్థలం లేదని చెప్పారు, అందుకే పీహెచ్ సీ ప్రాంగణంలో కడుతున్నాం" అని సమర్థించుకున్నారు.

# సంపూర్ణ అక్షరాస్యతే అక్షరాంధ్ర లక్ష్యం

పాఠ్య పుస్తకాలు, వర్క్ షీట్లు అందజేయడంతో పాటు, వీడియో పాఠ్యాంశాల ద్వారా కూడా బోధన కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. భోదనాభ్యాసన ప్రక్రియ అనంతరం లబ్ధిదారుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఫిబ్రవరి చివరి వారంలో ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. అలాగే మార్చి 29న ఎన్.ఐ.ఓ.ఎస్, న్యూ ఢిల్లీ వారిచే ఎఫ్.ఎల్.ఎన్.ఏ.టి ఫైనల్ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ వయసులో చదువు అవసరమా అనే సందేహాలు పక్కనపెట్టి, అక్షరాస్యత వల్ల భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. తల్లిదండ్రుల చదువు ద్వారా తమ పిల్లల చదువు కూడా మెరుగు పడుతుందన్నారు. వ్యక్తిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలనుసమర్థవంతంగావినియోగించుకునేఅవగాహన ఏర్పడుతుంద న్నారు. జిల్లా అక్షరాస్యత రేటును గణనీయంగా పెంచేందుకు అధికారులు, వాలంటరీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలనికలెక్టర్పిలుపునిచ్చారు.అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి, అనంతపురము జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగాముందుకుసాగాలనికోరారు.కార్యక్రమంలోవయోజన విద్య ఉపసం చాలకులుసంపంగి వెంకటేశ్వర్లు, వయోజన విద్య సిబ్బంది సూర్యనారాయణ, శ్రీధర్, రమణ, లక్ష్మినారాయణ, లక్ష్మి ప్రసన్న, ఆర్.పి.లు రాణి, సునంద, మాధవి, వాలంటరీ టీచర్ రాజ్యలక్ష్మితో పాటు అభ్యాసకులు పాల్గొన్నారు.



# ఈ నెల 9న ఉపాధి కూలీల హామీ చట్టంపై ధర్నా

**సోమందేపల్లి టౌన్ ఫిబ్రవరి 5 మనం న్యూస్** : సిపిఐ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం ఏపీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని ఉపాధి కూలీలకు నష్టం కలిగించే వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలని ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి ఎనిమిదో తారీకు వరకు గ్రామాలలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సిపిఐ నాయకులు పేర్కొన్నారు. అందులోభాగంగా చిలమత్తూరు మండలం లో ఉపాధి కూలీలతో గోవింద్ రెడ్డి అధ్యక్షతన కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి ఎనిమిదో తారీకు వరకు జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాలలో ప్రచారా ఆందోళనలో భాగంగా చిలమత్తూరు మండలంలో



ప్రచార కరపత్రాలు పంపిణీ చేస్తూ ఆందోళన కార్యక్రమాల్లో చేసి ఉపాధి కూలీలను చైతన్యపరిచి ఈనెల తొమ్మిదో తారీకు పెనుగొండ సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోజు కార్యక్రమానికి పెనుగొండ డివిజన్ పరిధిలో వివిధ మండలాలు గ్రామాల్లో పని చేసే ఉపాధి కూలీలందరూ పాల్గొనిధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమందపల్లి సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, చిలమత్తూరు లక్ష్మీ కామ్రూన్ భాయ్,నాగప్ప, ఉమర్, ఆంజనేయులు, నాగరాజు, లక్ష్మీరాజమ్మ,అశ్వత్, అమ్మ రాము, రంగప్ప, శ్రీనివాసులు,కృష్ణవేణి, కిష్టప్ప,సుజాతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్-మే నెలల్లో జిల్లాకు కొత్త ఆర్టీసీ బస్సులు



అనంతపురం,ఫిబ్రవరి 05 మనంన్యూస్ ప్రతినిధి : ఏప్రిల్, మే నెలల్లో అనంతపురం జిల్లాకు నూతన ఆర్టీసీ బస్సులు రాబోతున్నాయని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు తెలిపారు. గురువారం అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రీజినల్ మేనేజర్ కార్యాలయానికి వారు భూమి పూజ చేశారు. రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పనులను ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎం, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఆర్ఎం కార్యాలయం పాత భవనంలో ఉందన్నారు. కార్యాలయం నిర్మాణం కోసం తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు రెండుకోట్లు నిధులు తీసుకొచ్చారన్నారు. నాగరాజు ఛైర్మన్ అయ్యాక రూ.20 కోట్లతో రీజనల్ పరిధిలో పలుఅభివృద్ధికార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ బస్టాండ్లలో పరిస్థితులు పూర్తిగా మారాయన్నారు. ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతపురం నగరంలో రోజురోజుకూ జనాభా పెరుగుతున్న దృష్ట్యా 10 సిటీ సర్వీసులు తీసుకు రాబోతున్నామన్నారు. ఇందుకు పది ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. స్త్రీశక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇప్పుడు శ్రీకాకుళం నుంచి హిందూపురం వరకు మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. అంతే కాక అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 20 నెలల్లో 130 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. 30ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపుతున్నట్లు ఆయన చెప్పారు. అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.ఆర్.టి.సి రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఆర్టీసీని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ఆర్.టి.సి ఉద్యోగులు, ప్రయాణికుల సౌకర్యాలు గురించి ఎవరూ పట్టించు కోలేదన్నారు. తమ రీజనల్ పరిధిలో తాను ఛైర్మన్ గా వచ్చినప్పటి నుంచే 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. గుత్తి బస్టాండ్ నిర్మాణాన్ని 6 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. రాయదుర్గంలో 60 లక్షల రూపాయలతో బస్టాండ్ ఆధునీకరణ చేస్తున్నామన్నారు. మడకశిర డి.ఎం. కార్యాలయాన్ని 30 లక్షలతోనూ, హిందూపురం బస్టాండ్ లో 10 లక్షలతో ప్రయాణీకుల సౌకర్యం కోసం పలు నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు.

- అనంతకు 10 ఎలక్ట్రిక్ సిటీ సర్వీస్ బస్సులు
- ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూలనాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- రూ.2కోట్లతో ఆర్టీసీ ఆర్ఎం ఆఫీస్‌కు భూమి పూజ





కదిరి, ధర్మవరం, పెనుకొండలో కూడా ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. మూడు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఆర్ఎం కార్యాలయానికి రెండు కోట్ల రూపాయలతో భూమి పూజ చేసినట్లు ఆయన వివరించారు. ప్రయాణికులు ఎక్కడా ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అదే సమయంలో ఉద్యోగుల సమస్యలు కూడా దీర్ఘకాలికంగా ఉన్న వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎంప్లాయిస్ మెడికల్ అన్ ఫిట్ విషయంలో మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని 2000 కుటుంబాలకు న్యాయం చేశారన్నారు. ప్రమోషన్ల విషయంలో కూడా వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఏప్రిల్, మే నెలలో కొత్త ఆర్టీసీ బస్సులు రాబోతున్నట్లు ఆయన వివరించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటికే లక్షలాది మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని నాగరాజు తెలిపారు..

# ప్రకృతి వ్యవసాయ సాగుపై అంతర్జాతీయ బృందం పరిశోధన



**తాడిమర్రి(బత్తలపల్లి), ఫిబ్రవరి 5 మనంన్యూస్:**
ప్రకృతి వ్యవసాయం సాగు విధానంపై ఫ్రాన్స్ చెందిన అంతర్జాతీయ పరిశోధన బృందం పంటలపై అధ్యాయనం చేశారు. గురువారం శ్రీసత్య సాయి జిల్లా తాడిమర్రి మండలం నార్సింపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన పంటలను వారు పరిశీలించి రైతులతో నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా గ్రామంలోకి రావడంతోఏపీ సీఎన్ఎఫ్ అధికారులు, గ్రామస్తులు కలిసి వారికి స్వాగతం పలికారు. అనంతరం ఎద్దుల బండిపై ఊరేగించారు. అనంతరం రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న పంటలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మా నాయక్, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్. నవీన్ ఆధ్వర్యంలో డా.బ్రునో డోరియన్ (సీనియర్ ఎకనామిస్ట్), పీహెచ్‌డీ పరిశోధకురాలు క్యారీ లేఫాల్ట్ ప్రకృతి వ్యవసాయంపై సెమీ-డైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించారు. ముందుగా సీఆర్ పీ నబీ రసూల్‌తో మాట్లాడారు. చర్చించి తరువాత ఎటిఎం మోడల్ ,ఏ గ్రేడ్ మోడల్, పీఎండిఎస్ మోడల్స్ రకాల పంటలు పరిశీలించారు.వారితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఇతరత్రా పంటలు సాగు చేస్తున్న రైతులను కూడా కలిసి పంటల వివరాలను అడిగి వాటిపై అధ్యాయనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ వైఎస్ఎస్ సిబ్బంది ఏంటి హరికుమార్, గంగమ్మ, ఎల్ వన్ నారాయనప్ప , ఎన్ఎఫ్ఐ శ్రీహర్ష, ముత్యాలప్ప సిబ్బంది పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో

– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి

**మడకశిర, ఫిబ్రవరి 05,మనంన్యూస్:**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూలీల వలసలు నివారణకోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను ఉమ్మడి అనంతపురము జిల్లా, నార్పల మండలం ,బండ్ల పల్లి గ్రామంలో యుపిఏ చైర్మన్ శ్రీమతి



సోనియా గాంధీ, ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను ప్రారంభించి వారి చేతుల మీదుగా ఉపాధి కూలీలకు తొలి జాబ్ కార్డులు పంపిణి చేసిన విషయం తెల్సిందే. అయిన ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చి నప్పటి నుశీచి జాతిపితా మహాత్మాగాంధీ పట్ల జరుగుతున్న అవమానం దురదృష్టకరం.జాతీయ ఉపాధి హామీ పథకంనకు ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించడంతో పాటు ఉపాధి హామీ పథకంను నిరుగారుస్తూ కూలీల కడుపు కొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురా లు శ్రీమతి వైఎస్ షర్మిళరెడ్డి బండ్లపల్లి నుండి చేపట్టిన ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర గురువారం పుంగనూరు



చేరుకోవాడంతో మాజీ మంత్రి రఘువీరారెడ్డి యాత్రకు హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఉపాధి హామీ పథకం కూలీల పాలిటకల్పతరువుగా,ఓ వరంలా నిలిచిన విషయం తెల్సిందేనన్నారు. మహాత్మాగాంధీ పేరును తొలగించడంతో పాటు ఉపాధి హామీ పథకంను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని అయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. పుంగనూరు వీదుల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున హాజరై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరేత్తిశీచి రఘువీరారెడ్డి యాత్రను కొనసాగించారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



**ఆత్మకూరు ఫిబ్రవరి 5 మనంన్యూస్** : పదవ తరగతి పరీక్షలలో వంద శాత ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని ఎంపీడీవో లక్ష్మి నరసింహ స్వామి సూచించారు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ బిసిహాస్టల్‌ను ఎంపీడీవో సందర్శించారు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు రాయుటకు సన్నాహంలో భాగంగా జరుగుతున్న నూరు రోజుల ప్రోగ్రాం గురించి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి ఉపాధ్యాయులతోచర్చించారువిద్యార్థులతో మాట్లాడి వారికి వస్తున్న మార్కులు గురించి తెలుసుకున్నారు పరీక్షలు రాయడంలో విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు బీసీ హాస్టల్ సందర్శించి వార్డెన్ తో పిల్లలతో మాట్లాడారు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి చదువు పట్ల శ్రద్ధ వహించాలనిఇళ్లవద్ద పిల్లల చదువుకోడానికే సరైన వాతావరణం కల్పించాలని సూచించారు ప్రతిరోజు స్కూలుకు వచ్చేలాగా చర్యలు తీసుకోవాలన్నారు నూరు రోజుల ప్రణాళికలో భాగంగా ఐదు విడతల పరీక్షలు నిర్వహించడం అయినది వారి ప్రతిభను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని ఉపాధ్యాయులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# దళిత గిరిజన వర్గాలకు బ్యాంకుల్లో పూచీకత్తు లేని రుణాలు ఇవ్వాలి

– వికెసి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్



**అనంతపురం, ఫిబ్రవరి 05 మనంన్యూస్** : ఎస్సీ, ఎస్టీల వర్గాల వారు జీవనోపాధి కోసం బ్యాంకులు నందు రుణాల మంజూరు చేయాలని కోరగా, బ్యాంకు సిబ్బంది వారు ఎస్సీ ఎస్టీలకు అనేక షరతులు పెట్టి ఋణాలు ఇవ్వకుండా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూన్నారని వికెసి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ మండిపడ్డారు. దళిత గిరిజన ప్రజలకు ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి కూలీ పనులు చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి నేపథ్యంలో ఎస్సీ ఎస్టీలకు జీవనోపాధి కోసం బ్యాంకులు తక్షణమే పూచీకత్తు లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలో ఉన్న బ్యాంకులను ముట్టడిస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాకే మారెన్న, దోణతిమ్మప్ప, గోపాల్, లాయర్ రామాంజినేయులు, ఎసన్న తదితరులు పాల్గొన్నారు.

# సంధా సోదరులు దాతృత్వం

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 6 మనంన్యూస్** : పట్టణంలోని రాజేంద్రనగర్ లో నిర్మిస్తున్న శ్రీ వరాల వరసిద్ధి వినాయక దేవస్థానమునకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సంధా రాఘవ, సంధా రవీంద్ర సోదరులు రూ. 50 వేల రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మా ణము కొరకు తనవంతుగా ఈ విరాళమును అందజేసినట్లు సంధ రాఘవతెలిపారు.అనంతరంఆలయ కమిటీ వారు సంధ రాఘవ ను సన్మానం చేసి ప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు.కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీశైలం నారాయణ, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి వారి హుండి లెక్కింపు

– దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి నరసింహారాజు



**అమరాపురం, ఫిబ్రవరి 05,మనంన్యూస్:** నేడు శుక్రవారం అమరాపురం మండలం ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖకార్యనిర్వాహణ అధికారి నరసింహారాజు తెలిపారు. గురువారం విలేకరులతో అయన మాట్లాడుతూ ఇదే నెల 15నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరిగి తుందన్నారు.దీనిలో భాగంగానే నేడు శుక్ర వారంఉదయం10 గంటలకు స్వామి వారి శాశ్వతహుండీలనులెక్కించబడటం జరుగు తుందన్నారు. కావున దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, పోలీసులు, హేమావతిగ్రామప్రజలు,భక్తదులు సహకరిం చవలసినదిగా ఇఓ నరసింహరాజు కోరారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థిక సాయం

బెలుగుప్ప ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల చేయూత



**బెలుగుప్ప ఫిబ్రవరి 5 మనంన్యూస్** : బెలుగుప్ప ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఎం గౌతమి బాయ్ అనే విద్యార్థి ని చిన్నప్పటినుంచి మల్టిపుల్ డిజార్డర్ (డిజేబుల్)తో బాధపడుతోంది. ఇటీవల గత కొన్ని రోజులుగా విద్యార్థినిని ఈ సమస్య ఎక్కువగా బాధిస్తోంది మెడిసిన్ కోసం ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తోంది విషయం తెలుసుకున్న బెలుగుప్ప ఉన్నత పాఠశాలఉపాధ్యాయులుస్పందించిఅమ్మాయికికుటుంబసభ్యులకు మనోధైర్యం చెప్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట ప్రసాద్ ఉపాధ్యాయ బృందం చేతులమీదుగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. డిసెంబర్లో జరిగిన జిల్లాస్థాయి పారా ఒలంపిక్స్ స్పోర్ట్స్ ఈవెంట్లో అమ్మాయి పాల్గొనడం విశేషం అందుకు సంబంధించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్ ను ఈరోజు గౌతమి భాయికిఅందజేయడం జరిగినది ఈ సందర్భంగా విద్యార్థినిని గౌతమి భాయి చిరునవ్వుతో తనహర్షాన్నితెలియజేసింది..కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ , స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు బి వనిత ఇతర ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి హాజరు

– మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌తో కలయిక

– రంగే గౌడ్ ఈరలక్కప్ప తదితరులు

**మడకశిర, ఫిబ్రవరి 05,మనంన్యూస్:** రాయల లిఫ్ట్ ఇరిగేషన్ పై సిఎం చంద్రబాబు వైఖరికి నిరసనగా పోతిరెడ్డిపాడు వద్ద జరిగిన భారీ బహిరంగ సభ సమావేశానికి వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుంచిటి వక్కలిగా అనుబంధ విభాగంరాష్ట్ర అధ్యక్షుడు జి. రంగగౌడ, మడకశిర వైసిపి ఇంచార్జి ఈరలక్కప్ప తదితరులుహాజరయ్యారు. ఈ సందర్భంగా వారు హిందూపురం మాజీ ఎంపి గోరంట్లమాధవ్‌నుమర్యాదపూర్వకంగాకలసిప్రస్తుతతాజారాజకీయ పరిస్థితులు పట్ల వారు చర్చించినట్లు మనం ప్రతినిధికి రంగే గౌడ్ ఫోన్లో వివరించారు.



# కూటమి ప్రభుత్వ పాలనపట్ల తప్పుగా మాట్లాడటం సమంజసం కాదు

– సింగల్ విండో అధ్యక్షులు గణేష్



**అమరాపురం, ఫిబ్రవరి 05,మనం న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలన తీరు పట్ల రొళ్ల మండల వైసిపి నాయకులు తప్పుగా మాట్లాడుతూ ప్రజలను తప్పు దోవ పట్టించడం సమంజసంకాదని సింగల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్ తీవ్రంగా ఖండించారు. అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూరొళ్ల లో బుధవారం జరిగిన మండల ప్రజాపరిషత్అధ్యక్ష (ఎంపీపీ) ఎన్నికల అవిశ్వాస తీర్మానం చేసిన తర్వాత వైసిపి నాయయుకులుకూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పట్ల తప్పుడు వాక్యాలు చేయడం దయ్యాలు వేదాలు అల్లినట్లుశీదని అయన ఏద్దేవా చేసారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాల గురించి ప్రజలకు వివరిస్తూ, ఇప్పటికే ప్రతి మండలానికి ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీటి సదుపాయం, సిసిరోడ్లు, బిటిరోడ్లు, పెన్షన్ లు, సీఎం ఆర్ఎఫ్‌చెక్కులుపంపిణీ,సూపర్‌సిక్స్ పథకాలు అమలు తీరు పట్ల వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడిన మాటలను అయన తిప్పికొట్టారు. ప్రస్తుతం జరుగు తున్న మడకశిర నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమశీ గురించి అయన స్పష్టంగా వివరించారు.మాజీ ఎమ్మెల్యే, తిప్పేస్వామి,టిడిపి జిల్లాఅధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గురించి ఎవరైనా సరే తప్పుగా మాట్లా డితే మాత్రం చూస్తూ ఊరుకోమని అయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం తీరుపట్ల మాట్లాడే అర్హత రొళ్ల వైసిపి నాయకులకు లేదని సింగల్ విండో అధ్యక్షులు గణేష్ హితవు పలికారు. ఈ సమావేశంలో మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు బంగారు పాళ్యం తిప్పేస్వామి, వలస పంచాయతీ టిడిపి కన్వీనర్ నాగరాజు,టిడిపియూత్స్ తమ్మడేపల్లి హనుమంతరాయ, పాల్గొన్నారు.

# తపాలా శాఖలో ఉత్తమ సేవలకు గుర్తింపు

– హలుకూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మధుసూదన్ వలస శివలింగప్పకు ఘన సన్మానం



**అమరాపురం, ఫిబ్రవరి 05,మనంన్యూస్:** తపాలా శాఖలో ఉత్తమ సేవలు అందిస్తున్న అమరాపురం మండలంలోని హలుకూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మధుసూదన్, వలస పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ శివలింగప్పలకు తపాలా శాఖ ఉన్నంతధికారులు చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు, వారిని ఘనంగా సన్మానించారు. అమరాపురం, హేమావతి తపాలా శాఖ కార్యాలయాలలో గ్రామీణ జీవిత బీమా పాలసీల సేకరణలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు హలుకూరు బ్రాంచ్ పోస్ట్ పోస్ట్ మాస్టర్ మధు సూదన్, వలస పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ శివలింగప్పలను పోస్టల్ శాఖ అధికా రులు, సిబ్బంది కలిసి తపాలా కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.అమరాపురం మండలం హేమావతి పంచాయితీ కేంద్రంలోని సబ్ పోస్టాఫీసులో జరిగినసభసన్మానసభకార్యక్రమంలో హిందూ పురంపోస్టల్ ఎస్పీరెడ్డిబాషా, అసిస్టెంట్ సూపరెంట్ మల్లికార్జున, మడకశిర పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ భాష, తపాలా బీమా డెవలప్మెంట్ ఆఫీసర్ నరసి oహమూర్తి,సబ్ పోస్టుమాస్టర్లు చౌదన్న, రాజశేఖర్, ఉమేష్ నాయక్, తదితరుల చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు అవార్డును అందజేశారు. మడకశిర డివిజన్ పరిధిలో అమరాపురం పోస్టల్ బీమా పథకాల గురించి ప్రజల్లో అవగాహన పె oచడంలో,పెద్ద సంఖ్యలో పాలసీలు చేయిం చడంలో హలుకూరు మధుసూదన్ తీసుకున్న చొరవను అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు . ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు పోస్టల్ బీమా ప్రయోజనాలను అందించడమే, లక్ష్యాలను అధిగమించడంలో తాను ముందంజలో ఉన్నారని ఎస్పీ రెడ్డి బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, గ్రామీణ తపాలా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# మడకశిర ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

– జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**మడకశిర, ఫిబ్రవరి 05,మనంన్యూస్:** మడకశిరలో ఇటీవలే నూతనంగా ప్రారంభించిన రెవెన్యూ డివిజనల్ కార్యాలయంను గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డు రూమ్‌ను జిల్లా అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పాత రికార్డులను భద్రపరచడమే కాకుండా, కార్యాలయ ప్రాంగణాన్ని, రికార్డు గదులను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అధికారు లకు అయన పలు సూచనలు సలహాలు నిచ్చారు.పారదర్శకతను పెంచేందుకు ప్రతి ఫైల్‌ను తప్పనిసరిగా 'ఈ-ఆఫీస్' ద్వారానే పంపాలని సిబ్బందిని అయన ఆదేశించారు.ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి, సిబ్బందికి సమయపాలన పాటించాలని ఆదేశించారు. మొత్తం కార్యాలయ ఏర్పాట్లను సమీ క్షించారు.మడకశిర డివిజన్ కొత్తగా ఏర్పడినం దున,పెనుకొండనుండిఅవసరమైనఅన్ని రికార్డు లను వీలైనంత త్వరగా తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశిం చారు.తదుపరిమడకశిరతహశీల్దార్ కార్యాలయాన్ని కూడాతనిఖీచేసి, మ్యుటేషన్ ఫైళ్లను తనిఖీ చేశారు, డిజిటల్ రికార్డులను సమీక్షించారు. కార్యాలయ రిజిస్టర్ల నిర్వహణను తనిఖీ చేశారు. నిర్దేశించిన విధానం ప్రకారం అన్ని రికార్డులను సరిగ్గా, క్రమపద్ధతిలో తయారు చేసి నిర్వహించాలని తహశీల్దార్, రెవెన్యూ సిబ్బందిని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలోమడకశిర ఆర్‌డిఓ ఆనంద్ కుమార్, స్థానిక రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

– ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ – జిల్లా ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలకు రు. 2 లక్షల ఆర్థిక సాయం

**అనంతపురం ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి :**

అనంతపురం ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు మృతదేహానికి గురువారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇతను 1996లో కానిస్టేబుల్ గా చేరారు. ప్రస్తుతం జిల్లా ఏ.ఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు. సుబ్బరాజు రైలు కిందపడి మృతి చెందారు.. స్థానిక నవోదయ కాలనీకి చెందిన సుబ్బరాజు



మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో నవోదయ కాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య రాధమ్మ, కుమారుడు మాధవ్, కుమార్తె మేఘనలు ఉన్నారు. జిల్లాఎస్పీపి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణలు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల్లోపోలీసుఅధికారులసంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, బ్యాచిమేట్స్‌సూరి,ప్రకాష్, బిటిస్వామి, రామకృష్ణతో పాటు మృతుని బంధువులు, పాల్గొన్నారు.

# యువత జీవితాలతో రాజకీయ ఆటలు తగదు

### సంతోష్ కుమార్ హెచ్చరిక




**అనంతపురం ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి :** నిరుద్యోగ యువత ఆశలను తుంచేస్తూ, ఎన్నికల హామీలను గాలికి వదిలేసిన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోష్ కుమార్ పిలుపు నిచ్చారు.గురువారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. తక్షణమే ఉద్యోగ నియామక క్యాలెండర్‌ను ప్రకటించాలన్నారు., నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ప్రతి యేటా విడుదల చేయాల్సిన ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా ప్రకటించకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ఆయన విమర్శించారు. యువత జీవితాలతో రాజకీయ ఆటలు ఆడటం తగదని ఆయన హెచ్చరిక చేశారు.ఇదే సమయంలో తిరుపతిలోని మోహన్ బాబుకు చెందిన శ్రీ విద్యానికేతన్ విశ్వ విద్యాలయంలో ఫీజుల అవకతవకలను ప్రశ్నించేందుకు వెళ్తున్న అఖిల భారత యువజన సమాఖ్య విద్యార్థి నేతలు అలీ అక్బర్, వినోద్ కుమార్‌లను అపహరించి దాడి చేయడం కళాశాల యాజమాన్య నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఏ.ఐ.వై. ఎఫ్ నేతలు తీవ్రంగా ఖండించారు.ఈ ఘటనకు సంబంధించి యూనివర్సిటీ ప్రజా సంబంధ అధికారి, భద్రతా సిబ్బందితో సహా 13 మందిని పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇది కేవలం తమ మొదటి అడుగు మాత్రమేనని, ఈ దాడి వెనుక ఉన్న విద్యాసంస్థ యజమానులు సినీ నటులు మోహన్ బాబు, ఆయన కుమారుడు మంచు విష్ణుల పాత్రపై కూడా సమగ్ర విచారణ చేయాలన్నారు. బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నిస్తే ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి, విద్యార్థులకు భద్రత, ప్రజలకు న్యాయం సాధించే వరకు తమ అఖిల భారత యువజన సమాఖ్య పోరాటం ఆగదన్నారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత విస్తృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ, ఉపాధ్యక్షులు సామ్యూల్, కోశాధికారి శ్రీనివాస్, నగర నాయకులు రియాజ్, తేజ, నందా, తేజస్విన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే పరమావధిగా అహుడ గ్రీవెన్స్

### అహుడా సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

### ప్రత్యేక గ్రీవెన్స్ లో అర్జీలు స్వీకరించిన అహుడా చైర్మన్ టి.సి.వరుణ్




**అనంతపురం ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి:** సమస్యల పరిష్కారమే పరమావధిగా భావించి తమ అహుడా సంస్థ తరపున ప్రజలనుండి అర్జీలు స్వీకరిస్తున్నామని అనంతపురం- హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ టి.సి.వరుణ్ అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు. ప్లానింగ్ విభాగం, ఎల్ఆర్ఎస్, ఇతర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.కార్యక్రమంలో అహుడా పీఓ. కె.ఎం.డి. ఇషాక్, జీపీఓ హరీష్ చౌదరి, ఏఓ అరుణ కుమారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మంజునాథ స్వామి ధ్వజస్తంభ వార్షికోత్సవం

**బెలుగుప్ప ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న శ్రీ మంజునాథ స్వామి ఆలయం లో ధ్వజస్తంభ వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించబడనని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.స్వస్తిశ్రీ విశ్వా వసు నామ సం" ఉత్తరాయణం మాఘమాసం కృష్ణ పక్షం పంచమి 6వ తేదీ శుక్రవారం శ్రీ మంజునాథ స్వామి ధ్వజస్తంభ వార్షికోత్సవ సందర్భంగా పూజా కార్యక్రమాలు: ఉదయం 6 గం" నుండి గణపతి పూజా, పుణ్య హవాచనం, శ్రీ మంజునాథ స్వామి ఏక వార రుద్రాభిషేకం, పలాభిషేకం, కలశ స్థాపన, ఋత్విక్ గర్వణశీ, గణపతి హోమం నవగ్ర హహోమం, మృత్యుంజయహోహం, పూర్ణహుతి, మహా మంగళహారతి, తీర్థప్రసాద్వినియోగం, అనంతరం అన్నదాన వితరణ నిర్వహించబడును ఈ పూజా కార్యక్రమాలు కె. చిరంజీవి స్వామి ఆధ్వర్యంలో జరుగును. కావున బెలుగుప్ప గ్రామ ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని మంజునాథ స్వామి కృప కు పాత్రగలరని ప్రార్థన, 4:00 గం"స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించబడును, అలాగే శివ స్వాములచే అగ్నిగుండ ప్రవేశంరాత్రి 8:30 గంటలకు నిర్వహించబడును.



# సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న కుమారస్వామి



**ఆత్మకూరు ఫిబ్రవరి 5 మనంన్యూస్ :** పంపనూరు సుబ్రమణ్య స్వామిని ఆంధ్ర ప్రదేశ్ బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి దర్శించుకున్నారు గురువారం ఆయన అనంతపురం నగరానికి సమీపాన ఉన్న పంపునూరు సుబ్రహ్మణ్యస్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ పాలకమండలి చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి సభ్యులు ఈవో బాబు మేళతాళాలు వాయిద్యాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి జ్ఞాపిక చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు స్వామి వారి విశిష్టతను తెలియజేశారు అనంతరం జిల్లా జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కడవం దామోదర్ ఆధ్వర్యంలో జరగబోయే వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకాల వివరణ కార్యక్రమానికి ముందుగా అనంతపురం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ తెగదొడ్డి తిమ్మారెడ్డి రాష్ట్ర త్రిష మోర్చా ఉపాధ్యక్షులు సతీష్ చంద్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి డి నాగరాజు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి మైదుకూరు ఆంజనేయులు తదితర నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు



# పారదర్శకంగా కుటుంబ సర్వే చేయాలి

### మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య ఆదేశం

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** ఎలాంటి తప్పు ఒప్పులు లేకుండా సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకంగా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ఆదేశించారు. గురువారం ధర్మవరం పట్టణంలోని పలు వార్డులో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కుటుంబ సభ్యులతో పూర్తి సమాచారం తెలుసుకున్న అనంతరం నమోదు చేయాలని తెలిపారు. ఇంటింటా పక్కాగా సందర్శించి సమాచారం తెలుసుకోవాలని సూచించారు. పూర్తి తెలుసుకున్న సమాచారాన్ని ఆన్లైన్లో పొందుపరచాలని ఇబ్బందికి వివరించారు. భవిష్యత్తులో ప్రతి కుటుంబం యొక్క సమాచారం ప్రభుత్వం వద్దఉండటంవల్ల అందరికీ సముచితంగా సంక్షేమ ఫలాలు అందడానికి ఈ సర్వే దోహదపడుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిపిఎస్ విజయభాస్కర్, ఆర్ఐ అశ్వర్థ నారాయణ, శివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బియస్ఆర్ జన్మదిన వేడుకలు



**గుంతకల్లు ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** బహుజన ఉద్యమనేత, బహుజన సమాజ్ పార్టీ రథసారథి జిల్లా గుంతకల్లు నియోజక వర్గం ఇంచార్జి బైనేని శ్రీనివాస రాజు 60 వ జన్మదిన వేడుకలు గుంతకల్లులోని స్థానిక బి.యస్.పి కార్యాలయంలో గురువారం 05-02-2026 న, ఉదయం 11 గంటలకు నాయకులు, కార్యకర్తలు, మిత్రుల మధ్యలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ "గత ముప్పై ఏళ్లుగా ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతం, బహుజన రాజ్యాధికారమే తన లక్ష్యంగా పని చేస్తూ బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి పాటుబడుతూ, తన జీవితాన్నే బహుజన సమాజానికి అంకితం చేసిన గొప్ప త్యాగమూర్తి బైనేని శ్రీనివాసరాజు అని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఉపాధ్యక్షులు యం.జామిని, పట్టణ అధ్యక్షులు బోయ రాధాక్రిష్ణా, ఇంచార్జి యం. జె. విల్సన్ బాబు, ఉపాధ్యక్షులు వి.సాజిదా బేగం, ప్రధానకార్యదర్శి సిరిశెట్టి పరశురామ్, కోశాధికారి వై. ఎర్రిస్వామి పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ఎం. ఆర్.పి. ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్, శాలువా దండతో సన్మానించి దళిత బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలగూర్చికొనియాడారు. బైనేని శ్రీనివాసరాజుని సన్మానించిన వారిలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి షేక్ నబి రసూల్, జిల్లా అధ్యక్షుడు షేక్ ఆలం నవాజ్, మునిసిపల్ లైటింగ్ భాష, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా కార్యదర్శి షేక్ బందే నవాజ్, నజీర్, బుడేల్ భాష, రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తగరం రామాంజనేయులు, నాయకులు జయరాం, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.






# మౌంట్ నీరింగ్ ట్రెక్కింగ్ లో ప్రతిభ కనబరచిన ఈశ్వర్ కు ఘన సన్మానం

### - శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**మడకశిర, ఫిబ్రవరి 05,మనన్యూస్:** మౌంట్ నీరింగ్, ట్రెక్కింగ్ రంగంలో విశేషమైన ప్రతిభ కనబరచిన మడకశిర పట్టణానికి చెందిన ఆర్. ఈశ్వర్ ను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ శాలువా తన కార్యాలయం నకు గురువారం పిలిపించుకుని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూయువత అడ్వెంచర్ స్పోర్ట్స్ వైపు ముందుకు రావడం ఎంతో ఆనందకరమని,ఇలాంటి విజయాలు జిల్లాకు మంచి గుర్తింపును తీసుకువస్తాయని అయన ప్రశంసించారు.అలాగే జిల్లా క్రీడల అధికారి కిషోర్ కూడాఈ సాధనపైహర్షంవ్యక్తంచేస్తూ,భవిష్యత్తులో మరింతఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.రాబోయే రోజుల్లో యువతకు అడ్వెంచర్ స్పోర్ట్స్‌పైఅవగాహనకల్పిస్తూ,మరిన్నివిజయాలు సాధించాలని ఆకాంక్షించారు, మడకశిర నియోజకవర్గం న కు మంచి గుర్తింపు తెచ్చినందుకు ఈశ్వర్ ను అభినందిస్తూ నియోజక వర్గం ప్రజలు శుభాకాంక్షలు తెలియజేసారు.

# జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌కు సన్నాహాలు పూర్తి

జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా క్రీడా దుస్తులు పంపిణీ



**అనంతపురం ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి** : జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ సందర్భంగా శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న క్రీడా పోటీలకు సంబంధించి పాల్గొనే జట్లకు అవసరమైన టీ షర్ట్స్, లోయర్లు, క్యాప్‌లు సిద్ధం చేయడం జరిగింది. ఈ క్రీడా దుస్తులను జిల్లా ఎస్పీ పి. జగదీష్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. సబ్ డివిజన్ల వారీగా పోటీల్లో పాల్గొనే ఆటగాళ్లు, క్రీడాకారులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ కేటాయించి, ఆ ప్రకారంగానే దుస్తులు తయారు చేయించారు., వాటిని సంబంధితసబ్‌డివిజన్ల టీంకెప్టెన్లకు జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు జట్టు భావనను,క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. జిల్లా పోలీస్ సిబ్బంది క్రీడల్లో చురుకుగా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఆర్‌అదనపు ఎస్పీఇలియాస్‌బాషా,ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి సత్యకుమార్ బత్తలపల్లికి రాక



**బత్తలపల్లి, ఫిబ్రవరి 5 మనంన్యూస్** : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడు (శుక్రవారం) బత్తలపల్లికి వస్తున్నట్లు మండల భాజపా కన్వీనర్ ఆకులేటి భాస్కర్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన విబీజీ రామ్ జీ పథకంపై వివరించడానికి మంత్రి సత్యకుమార్‌తో పాటు తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పరిటాల శ్రీరామ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు వస్తున్నట్లు వివరించారు. కావున మండలంలోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# 7న మెళవాయి గోమాత ఆశ్రమంలో గోపుజా మహోత్సం జయప్రదం చేయండి

– నిర్వాహకులు గోమాత నాగరాజు

**మడకశిర, ఫిబ్రవరి 05,మనంన్యూస్:** ఇదే నెల 7న శనివారం మడకశిర మం డలం, పంచాయతీ కేంద్రమైన మెళవాయి గ్రామంలోని గోమాత ఆశ్రమంలో గోపుజా మహోత్సవంను విజయవంతం చేయాల్సిందిగా గోమాత ఆశ్రమంనిర్వాహకులుగోమాతపూజారప్పనాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శనివారం ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 1గంటవరకు నిర్వహించే గోపుజాకార్యక్రమానికి ధర్మ గురువులు, ధర్మాధికారులు,మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు,ఎంపి, ఎమ్మెల్యేలు, అధికారులు, అనధికారులు,జిల్లా అధ్యక్షులు,పాలకవర్గం సభ్యులు హిందూ ధర్మంలో పుట్టిన ప్రతి సోదర సోదరి మణులు ప్రతి ఒక్కరు హాజరై గోపుజా కార్యమాన్ని విజయవంతం చేయాల్సిందిగా గోమాత నాగరాజు కోరారు.

# అగ్గి ప్రమాదంలో గడ్డివాము దగ్ధం

– లక్ష రూపాయలు నష్టం

**బెలుగుప్ప ఫిబ్రవరి 5 మనంన్యూస్** : మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం పూజారి గంగాధర్ స్వామి కి చెందిన గడ్డివాము కు అగ్గి పడడంతో గడ్డివాము దగ్ధమైంది, ఈ విషయం ఫైర్ ఇంజన్ అధికారులకు తెలపడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అర్పడం జరిగిందని బాధితుడు తెలిపారు, దాదాపు 1.50 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని పూజారి వాపోయారు.



# కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే వరకు ఎదిగాను




- కష్టపడితే గుర్తింపు వస్తుందనడానికి నేనే ఉదాహరణ
- క్లస్టర్ ఇన్ ఛార్జిల సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే పిలుపు

**అనంతపురం ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీలో కష్టపడితే గుర్తింపు వస్తుందనటానికి తానే ఒక ఉదాహరణయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ నూతన టిడిపికార్యాలయంలో గురువారం పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. 10, 11 క్లస్టర్ ఇన్ ఛార్జిలు, కో క్లస్టర్, డివిజన్, బూత్ ఇన్ ఛార్జిలతో ఈ సమావేశం జరిగింది. బూత్ ల వారీగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. చాలామంది తమ పరిధిలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటన్నింటినీ కచ్చితంగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ 2024లో భారీ మెజార్టీతో తనను గెలిపించారన్నారు. దీనిని ఎప్పటికీ తాను మరువనన్నారు. 60 ఏళ్ల రాజకీయఅనుభవమున్న అనంత వెంకట్రామిరెడ్డిని తాను ఓడించానంటే,అది కార్యకర్తల కృషితోనే సాధ్యం అయ్యిందన్నారు. గతంలో ఒక సామాన్య కార్యకర్త నుంచి తన ప్రయాణం మొదలైందన్నారు. నేడుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు తనను ఎమ్మెల్యే స్థాయి వరకు తీసుకొచ్చారన్నారు. ఒక సామాన్యుడు కూడా తెలుగుదేశం పార్టీలో ఏ స్థాయికి వెళ్తారో చెప్పడానికి తానే ఒక ఉదాహరణ అని అన్నారు. గతంలో ప్రధాని చేతుల మీదుగా తాను బెస్ట్ ఎంపీపీ అవార్డ్ ను అందుకున్నానన్నారు. పంచాయతీరాజ్ స్టేట్ కమిటీ సభ్యుడిగా పనిచేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కృషితో కోటి సభ్యత్వాలు సాధ్యమయ్యాయన్నారు. అనంతపురంలో గతంలో 23వేలు సభ్యత్వాలుఉంటే..నేడు78వేలసభ్యత్వాలు చేశామన్నారు. ఒక సుదీర్ఘ లక్ష్యంతో తాను పనిచేస్తున్నానని, చిన్నచిన్న వాటికి భయపడే పరిస్థితి లేదన్నారు. గత 20 నెలల్లో గతంలో ఎప్పుడు లేని విధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలను ఆదుకుంటున్నట్లు చెప్పారు. మునుపెన్నడు లేనివిధంగా అనంతపురంనియోజకవర్గానికిఎక్కువగా నామినేటెడ్ పదవులు వచ్చాయన్నారు. 11 మందికి స్టేట్ డైరెక్టర్లు, చైర్మెన్ లుగా అవకాశం కల్పించారన్నారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందన్నారు. మనం చేస్తున్న అభివృద్ధినిఓర్వలేకకొందరుతనను దెబ్బతీయడానికి పార్టీని అప్రతిష్ట పాలు చేయడానికి తనపై బురద చల్లుతున్నారన్నారు. ఇలాంటివి పార్టీ అధిష్టానం గమనిస్తోందన్నారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్నఆరోపణలనుతెలుగుయువత తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

# జాతీయస్థాయి పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య ప్రభంజనం



**అనంతపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్ :** స్థానిక కక్కలపల్లి పంచాయతీలోని శ్రీ చైతన్య పాఠశాల సీఓ ఐపిఎల్ ఐపిఎల్ బ్రాంచ్ లో విద్యార్థులు జాతీయస్థాయి పోటీపరీక్షలలో అత్యంత గణనీయ మైన ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజీఎం సుబ్బారెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం, మెడల్స్, క్యాష్ ప్రైజ్ అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఇంతటి ఘనత సాధించడానికి యాజమాన్య సహకారం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల కృషి తల్లిదండ్రుల సహాయ సహకారాలు దోహద పడ్డాయనికొనియాడారు. అంతేకాకుండా చైతన్యలో చదువుతున్న ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి అమోఘమైన ప్రతిభను కనుపరుస్తూ రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో శ్రీ చైతన్య కీర్తిని మారు మ్రోగిస్తున్నారు. ముఖ్యంగా జాతీయస్థాయిపోటీపరీక్షలలోఐఏపీటీలో నలుగురు విద్యార్థులు అర్హత సాధించి మెడల్స్ పొందారు. ఐఓక్యూఎం పరీక్షలలో 8 మంది జాతీయస్థాయిలో అర్హత సాధించారు డాక్టర్ హోమి బాబా బాల వైజ్ఞానిక్ పరీక్షలలో 33 మంది అర్హత సాధించి సర్టిఫికెట్లను కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో క్యాట్ పరీక్షలలో 323 మంది విద్యార్థులు అర్హత సాధించారు. 100 మందికి గోల్డ్ మెడల్స్ 52 మందికి క్యాష్ ప్రైజ్ అవార్డులు గెలుచుకున్నారు ఇంతటి ఘనత సాధించడానికి కృషిచేసిన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయ బృందాన్ని సిబ్బందిని కొనియాడారు. కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు మాట్లా డుతూ.. విద్యార్థుల కృషి తోపాటు ఉపాధ్యాయుల శ్రమ మేలికలయిక మీ విజయం కావున విద్యార్థులు గురువులు చెప్పిన విషయాన్ని చక్కగా పాటిస్తూ మీ లక్ష్యాలను చేరుకోవాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులలో బలమైన కోరిక సాధించాలనే తపన లక్ష్యసాధన కోసం పడిన శ్రమ వల్లవిద్యార్థులుఘనత సాధించాలని కొనియాడారు. ప్రతి విద్యార్థి కోరిక నమ్మకం ఆశ పెట్టుకోవడం అనే అలవాట్లను అలవర్చుకొని వారివారి కలలను సహకారం చేసుకోవాల్సి ందిగా విద్యార్థులకుసూచించారు. ఈకార్యక్రమానికి ఇంచార్జ్‌శ్రీనివాసపట్నాయక్,కోఆర్డినేటర్‌రాధా కృష్ణ, ఉపాధ్యాయులుబోధనేతరసిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలి : ఎస్టీయూ







**అనంతపురం, ఫిబ్రవరి 05, మనంన్యూస్** :

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ పరీక్షల నుండి మినహాయించాలని లేని పక్షంలో టెట్ రద్దు చేసే వరకు ఎస్టీయూ పోరాటం ఆపదని పోరాటం చేస్తూనే ఉంటుందని ఎస్టీయూ నాయకులు తెలియజేశారు. గురువారం డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఏఐజేఏసీటీఓ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ.. సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ వేతన సవరణ అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్ సీ ప్రకటనకు ఆలస్యం అవుతున్న పక్షంలో 30శాతం ఐఆర్ ప్రకటనకు తక్షణమే అమలు చేసేటట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని, అలాగే దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలు చెల్లింపులకు ఆదేశాలివ్వాలని, కేజీబీవీ స్టాఫ్ కు మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేయాలని, అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్ లకు లెక్చరర్స్‌గా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.కృష్ణమూర్తి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బి.సుధాకర్, మహిళా కార్యదర్శి బి.హైమావతి, జిల్లా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బిజెపి మహిళా మోర్చా సమావేశం

■ హాజరుకానున్న బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు "నిషీదా రాజు" ■ రాష్ట్ర అధ్యక్షురాలికి జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య ఆహ్వానం



**అనంతపురం ఫిబ్రవరి 5 మనంన్యూస్** : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 202627 కేంద్ర బడ్జెట్ సమ్మేళనం రాయలసీమ జోనల్ సమావేశం శుక్రవారం అనంతపురం నగరంలో బీజేపీ ఆఫీస్ నందు నిర్వహించనున్నారు.ఉదయం10గంటలకుఘనంగానిర్వహించేఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు "నిషీదా రాజు" ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అనంతపురంజిల్లాఅధ్యక్షురాలుదగ్గుపాటి సౌభాగ్య తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాకు విచ్చేస్తున్న ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు "నిషీదా రాజు"కు అనంతపురం జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు"సౌభాగ్యదగ్గుపాటి"జిల్లామహిళామోర్చాతరపున హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సమావేశంలో 202627 కేంద్ర బడ్జెట్‌లో మహిళల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాధికారతకు తీసుకున్న నిర్ణయాలపై చర్చించనున్నట్లు దగ్గుపాటి సౌభాగ్య తెలిపారు.కార్యక్రమంలో రాయలసీమ జోనల్ మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని దగ్గుపాటి సౌభాగ్య కోరారు.

## నాబార్డ్ సహకారంతో 6 నుంచి 8వ తేదీ వరకూ అనంత గ్రామీణ మహోత్సవం

**అనంతపురం, ఫిబ్రవరి 05 మనంన్యూస్ ప్రతినిధి:** అనంతపురం నగరంలోని సాయి నగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకూ మూడు రోజులపాటు గ్రామీణ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించ నున్నారు. అనంత గ్రామీణ మహోత్సవంగా నిర్వహించే ఈ కార్యక్రమం అనంతపురం నాబార్డ్ ఆధ్వర్యంలో నేస్తం ఎన్జీఓ సంస్థ వారు నిర్వహించనున్నారు.రాష్ట్రంలోనివివిధజిల్లాలనుంచినేతన్నలు, స్వయం సహాయకసంఘాల వారు, రైతులు వారు తయారు చేసిన ఉత్పత్తులు, పం టలు, ఆభరణాలు,పనిముట్లనుకార్యక్రమంలో ప్రదర్శించనున్నారు. అలాగే అమ్మకం చేయనున్నారు.ఈమేరకునాబార్డ్ డీడీఎం అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. నాబార్డ్ సహకారంతో శిక్షణ పొందిన స్వయం సహా యక సంఘాల సభ్యుల ద్వారాఇతరరైతన్నలు,నేతన్నలతోఅనంతగ్రామీణమహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆమెతెలిపారు.ఈఅవకాశాన్నిఅనంతపురం,శ్రీసత్యసాయిజిల్లాలకు చెందినవారు పెద్దఎత్తున పాల్గొని రైతన్నలు, నేతన్నలు, స్వయం సహాయక సంఘాల సభ్యులుఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని ఆమె కోరారు.

## నూతన తహసిల్దార్‌గా మధు నాయక్ బాధ్యతల స్వీకరణ



**గోరంట్ల ఫిబ్రవరి 5 మనం న్యూస్** : గోరంట్ల నూతన తాసిల్దార్‌గా మధు నాయక్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు, రెగ్యులర్ తహసిల్దార్ గా పనిచేస్తున్న మారుతి సోమందేపల్లి ఇంచార్జి తహసిల్దార్‌గా పనిచేస్తున్నారు,దీంతో గోరంట్ల మండలం జిల్లాలోనే పెద్ద మండలం తో పాటు భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి, దీంతో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న మధు నాయక్ ను గోరంట్ల ఇంచార్జి తహసిల్దార్ గా బదిలీ చేశారు, మారుతి గోరంట్ల ను తప్పించి, సోమందేపల్లి కి రెగ్యులర్ బాధ్యతలు అప్పగించారు,దీంతో మధు నాయక్ బాధ్యతలు చేపట్టారు

## భారత అంధుల మహిళా క్రికెట్ కెప్టెన్ కుమారి దీపికకు శుభాకాంక్షలు

– అమరాపురం కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ సూర్య దేవానాయక్



**అమరాపురం,ఫిబ్రవరి 05,మనంన్యూస్:** భారత అందుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ కుమారి టిసి దీపిక కు అమరాపురం కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ సూర్య దేవనాయక్ శుభాకాంక్షలు తెలియజేసారు. కెప్టెన్ దీపిక స్వగ్రామమైన అమరాపురం మండలం, హేమావతి పంచాయతీ, తంబాళహట్టిలోని తన నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ భారత అంధుల మహిళల క్రికెట్ కెప్టెన్ టి – 20 వరల్డ్ కప్‌లో భారత జట్టును విజేతగా నిలిపి దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన ఆమె ప్రతిభకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు. ఆమెతో భేటీ అయిన సందర్భంగా దాదాపు గంటకు పైగా స్నేహ పూర్వకంగా జరిగిన సంభాషణలో, ఆమె క్రికెట్ ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లు, క్రికెట్ పట్ల ఆమెకు అవకాశాలు ఎలా లభించాయనే అంశాలను దీపిక వివరించారన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ దీపికా కుటుంబ సభ్యులతో పాటు, అతిథుల కుటుంబ సభ్యులు కూడా వీడియో కాల్ ద్వారా మాట్లాడటం జరిగిందన్నారు.దీపిక స్వగ్రామం అమరాపురంనకు సుమారుగా 16 కిలోమీటర్ల దూరంలో ఉండటం విశేషమన్నారు. ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఈ భేటీ జరిగిందన్నారు.ఈ సందర్భంగా కెప్టెన్ దీపిక ఆత్మీయతతో స్మారకంగా ఒక క్రికెట్ బంతిని బహుమతిగా అందజేశామన్నారు. అనంతరం ఆమె స్వయంగా కెనరా బ్యాంక్, అమరాపురం శాఖను సందర్శించి, తన పేరుతో కెనరా ఏంజెల్ ఖాతాను ప్రారంభించారన్నారు. అదేవిధంగా, ఆమె తల్లిదండ్రులకుకూడా కెనరా బ్యాంకు అమరాపురం శాఖలోఖాతాలు ప్రారంభించడం జరిగిందన్నారు .కెప్టెన్ దీపిక ప్రతిభను గౌరవిస్తూ దేశ రాష్ట్రపతి, ప్రధానమంత్రి,వివిధరాష్ట్రాలగవర్నర్లు, ముఖ్యమంత్రులుసత్కరించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులు ఆమెను అభినందించిన విషయం తెల్సిందే .ఇలాంటిగొప్పక్రీడాకారిణిని ప్రత్యక్షంగా కలవడం, అలాగే బ్యాంకు శాఖను ఆమె స్వయంగా సందర్శించడం, ఖాతాను ప్రారంభించడం, బ్యాంకు సిబ్బందికిమాశాఖకుఎంతో గర్వకారణమని తనకు వ్యక్తిగతంగా ఎంతో ఆనందమని అమరాపురం కెనరాబ్యాంకుసీనియర్‌మేనేజర్‌సూర్య దేవానాయక్ తెలిపారు. వ్యక్తిగతంగా తనకు ఎంతో ఆనందం, గర్వాన్ని కలిగించిందని మేనేజర్ తెలిపారు.



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

– పట్టు రైతులకు సబ్సిడీ పరికరాలు పంపిణీ చేసిన మంత్రి సవిత



**పెనుకొండ ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** రైతులసంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పట్టు రైతులకు విస్తృత స్థాయిలో సబ్సిడీతో కూడిన పరికరాలను అందజేస్తోందని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, భువన విజయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టు రైతులకు సబ్సిడీతో కూడిన పట్టు పరిశ్రమ పరికరాలను మంత్రి సవిత పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి రైతులతో మాట్లాడుతూ, సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పరికరాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడునిలిచారన్నారు. రాయలసీమ ప్రాంతానికి సాగునీటితో పాటు తాగునీరు అందించిన ఘనత కూడా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పట్టు రైతులకు తగిన సబ్సిడీలు అందలేదని మంత్రి విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం సిరికల్చర్ రైతులకు సబ్సిడీ షెడ్లు, ఆధునిక పరికరాలు పురుగుల మందులు అందజేస్తున్నామని తెలిపారు.పట్టు రైతుల ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆమె పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాల రైతులకు 90 శాతం సబ్సిడీతో పట్టు పరిశ్రమ పరికరాలు,బీసీ వర్గాల రైతులకు 75 శాతం సబ్సిడీ అందజేస్తున్నామని స్పష్టం చేశారు. రైతుల ఆదాయం పెంచడం, పట్టు పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. పట్టు సాగు చేసే రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ ఆనందరావు సిరికల్చర్ జెడి శోభారాణి పెనుకొండ డివిజన్ ఏడి ఉమామహేశ్వరరావు, సిరికల్చర్‌ఆఫీసర్ నాగా ర్జున,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరుగురు గంజాయి విక్రేతలకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష..లక్ష చొప్పున జరిమాన

■ జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి తీర్పు ■ అనంత రూరల్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్



**అనంతపురం ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం, శ్రీ సత్యసాయి, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ఆరుగురు గంజాయి విక్రేతలకు జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి సి. సత్యవాణి గురువారం పదేళ్ల కఠిన కారగార శిక్ష తో పాటు ఒక్కొక్కరికి రు. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కఠిన కారాగార శిక్ష పడిన ముద్దాయిలు.అనంతపురం రెవిన్యూ కాలనీకి చెందిన కుంచపు వడ్డే పవన్ కుమార్ (23), నగరంలోని బళ్లారి రోడ్డులో ఎం.వై.ఆర్ ఫంక్షన్ హాలు వద్ద నివసిస్తున్న గాజుల అఖిల్ (23), తపోవనం ప్రాంతానికి చెందిన బి. ధనరాజ్ (21), కళ్యాణదుర్గంపట్టణానికి చెందిన గాజుల నాగరాజు (27),శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కొండమ నాయనిపాళ్యంకు చెందిన పూల సునీల్ కుమార్ (21),పశ్చిమ గోదావరి జిల్లా బీమవరం కు చెందిన పల్లె వెంకట రవితేజ (29)లు 2021 జూన్ 17న గంజాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. అప్పటి అనంతపురం రూరల్ ఎస్ఐ బి.నబి రసూల్ తన సిబ్బందితో కలసి వెళ్లి బళ్లారి రోడ్డులోని ఎం. వై.ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర వాహనాల తనిఖీ చేశారు. ఆసందర్భంగా అటుగా వెళ్తున్న కారును ఆపి తనిఖీ చేసారు. అందులో 29.100 కేజీల గంజాయి లభ్యమైంది. కుంచపు వడ్డే పవన్ కుమార్ దగ్గర 7 కిలోల 150 గ్రాములు,గాజులఅఖిల్ దగ్గర 7 కిలోల 150 గ్రాములు, పల్లె వెంకటరవితేజదగ్గర3 కిలోల 700 గ్రాములు, గాజులనాగరాజు దగ్గర 7 కిలోల 300 గ్రాములు, పూల సునీల్ కుమార్ దగ్గర ఒక కేజీ 900 గ్రాములు, బి ధనరాజ్ దగ్గర కిలో 900 గ్రాములు స్వాధీనం చేసుకోవడం జరిగింది. కేసులో అప్పటి అనంతపురము రూరల్ ఎస్.ఐ నబి రసూల్ ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ.డి. మురళీధర్ రెడ్డి కేసు నమోదు చేసి త్వరిత గతిన దర్యాప్తు చేసారు., దర్యాప్తు తరువాత, అనంతపురం ఏ.డి.జే కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.ఈ కేసును అనంతపురం జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి సి. సత్యవాణి ఈ కేసులోని సాక్షులను విచారించడం జరిగింది. నేరం రుజువు కావడంతో ఆరుగురు ముద్దాయిలకు పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రు. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు.ఈ కేసు ను స్పెషల్ పి. పి. లేపాక్షి నాయుడు ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.జిల్లా ఎస్.పి పి.జగదీష్ ఆదేశాల మేరకు కోర్టు మానిటరింగ్ సిస్టం విభాగం సీఐ విజయ భాస్కర్ గౌడ్, అనంతపురం రూరల్ సీఐ ఎన్. శేఖర్ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఏ.ఎస్.ఐ రజాక్,ప్రాసెస్ ఏ.ఎస్.ఐ. సునీల్ కుమార్, కానిస్టేబుళ్లు రామ మోహన్, రాజేశ్వర్‌రెడ్డి,అనంతపురం రూరల్ పోలీసులుసాక్షులనుసకాలంలోకోర్టులోహాజరు పరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు.

# చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను పంపిణీ చేసిన మంత్రి సవిత




**పెనుకొండ ఫిబ్రవరి 5 మనంన్యూస్ :** సామాజిక సేవలో చేతన ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి శాఖ మాత్యులు ఎస్. సవిత అన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో చేతన ఫౌండేషన్ సహకారంతో 75 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను మంత్రి సవిత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక సేవలో లభించే సంతృప్తి ఎన్ని పదవులు వచ్చినా రాదన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరిన వెంటనే గత సంవత్సరం కుట్టు మిషన్లు, తోపుడు బండ్లను చేతన ఫౌండేషన్ అందజేసిందని గుర్తుచేశారు. మానవ సేవే మాధవ సేవ అనే నమ్మకంతో చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. చేతన ఫౌండేషన్ దశాబ్దాలుగా పేదలకు అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, మహిళలు స్వయం ఉపాధితో తమ కాళ్ల మీద తాము నిలబడేలా ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకర మన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధితోనే కుటుంబం కూడా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వ అసమర్థత వల్ల విద్యా వ్యవస్థతో పాటు అనేక రంగాలు దెబ్బతిన్నాయని విమర్శించారు. 18 నెలల క్రితమే అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ…తమ సంస్థ గత 20 ఏళ్లుగా నిరంతరంగా సామాజిక సేవాకార్యక్రమాలునిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇదే సేవా భావనతో ముందుకు సాగుతా మనితెలిపారు. అనంతరం75 మంది లబ్ధిదారులకు తోపుడు బండ్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత దంపతులను చేతన ఫౌండేషన్ నిర్వాహకులు సత్కరించారు. అలాగే చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్, జాయింట్ సెక్రెటరీ సీతారామయ్యతో పాటు ఇతర సభ్యులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరమణ, మండల కన్వీనర్ దండు ఈశ్వర ప్రసాద్, నారాయణ స్వామి, నీరు గంటి చంద్రశేఖర్, మాధవ నాయుడు, మహబూబ్ బాషా,చేతన ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# కల్తీ లేదని శ్రీవారి ముందు జగన్ ప్రమాణం చేయగలరా

వైసిపినీ సూటిగా ప్రశ్నించిన పత్తి చంద్రశేఖర్



**పుట్టపర్తి ఫిబ్రవరి 5 మనంన్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి దుష్ట పరిపాలనకు కల్తీ లడ్డు పరాకాష్ట నెయ్యి కల్తీ లేదని శ్రీవారిపై ప్రమాణం చేస్తారని జనసేన పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఘాటుగా విమర్శించారు. గురువారం పుట్టపర్తి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి మహా ప్రసాదమైన లడ్డులో నెయ్యిలా కనిపించేందుకు వైసీపీ హయాంలో వాడిన కల్తీ నెయ్యి లో మోనోగ్లిజరైట్స్ అనే రసాయనం కీలకమైంది. దాన్ని కొవ్వు ద్వారా తయారు చేస్తారు. కొవ్వును 200 నుంచి 250 సెంటీగ్రేడ్ వద్ద వేడి చేసి దాని ద్వారా మోనోగ్లిజరైట్స్ తయారు అవుతాయని కెమికల్ అనలిస్టులు చెబుతున్నారన్నారు. మరి అలాంటి రసాయనం కల్తీ నెయ్యిలో వాడితే లడ్డు అపవిత్రం కాలేదని వైసీపీ నాయకులు చెప్పడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.పాలు లేవు, పెరుగు లేదు వెన్న లేదు అయినా నెయ్యి తయారైంది. అదెలాగో తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న మేధావికే తెలుసు అన్నారు.తిరుమలకు వెళ్ళిన నెయ్యి ట్యాంకర్లలో చుక్క నెయ్యి లేదు. మోనో గ్లిజరైట్ బీటా కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ లాంటివి వాడి నెయ్యి లాంటి ద్రవం సృష్టించారు. భక్తులను నిలువునా మోసం చేసిన వైసీపీ మేం నేరం చేయలేదు కేవలం హిందువుల్ని, వెంకన్న భక్తుల్ని మోసం మాత్రమే చేశామని దబాయించడం వారి బరితెగింపుకి నిదర్శనం అన్నారు. కల్తీ నెయ్యి విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం అర్థరహితం అన్నారు .వైసీపీ వాళ్ళు అధికారంలో ఉండి ఘోరాలు చేశారు. ఆ తరవాత అధికారంలోకి వచ్చింది కూటమి. మా పాలనలో పరిశీలన చేయగానే వాస్తవాలు బయటపడ్డాయి. వాటినిచూసిచలించిపోయి శ్రీ వేంకటేశ్వర స్వామిని వేడుకొంటూ గత పాలకులు చేసిన తప్పిదాలను మన్నించమని2024 సెప్టెంబర్, అక్టోబర్ మసాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. ఆ దీక్షను కూడా వైసీపీ వాళ్ళు తప్పుబడుతున్నారు అంటే వాళ్ళకు దేవుడంటే భక్తి, భయంలేవు.ధర్మంమీదవిశ్వాసం ఏమాత్రం లేద న్నారు. జగన్ అండ్ కో తిరుమల లడ్డు ను వారు కల్తీ చేయలేదని శ్రీవారిపై ప్రమాణం చేయగలరా అని ప్రశ్నిం చారు. మరోసారి తమ అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే క్షేత్రస్థాయిలో తిప్పి కొడతామనిపత్తిచంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఒడిసి మండల అధ్యక్షుడు ఈశ్వర్, బుక్కపట్నం మండలం అధ్యక్షుడు జయరాం తోట అనిల్ కుమార్ సింగిల్ విండో డైరెక్టర్ నారాయణస్వామి బొడపటి సాయికుమార్ అల్టిమేటమించారు.

# హజరత్ సయ్యద్ జాఫర్ షావలి ఖాద్రీ దర్గా 346వ ఉరుసు మహోత్సవాలు ప్రారంభం

**రాయదుర్గం ఫిబ్రవరి 5 మనంన్యూస్ :** పట్టణంలోని ఆత్మకూరు వీధిలో కొండపై ఉన్న హజరత్ సయ్యద్ జాఫర్ షావలి ఖాద్రీ దర్గాలో 346వ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 6వ తేదీ అనగా శుక్రవారం తెల్లవారు జామున గంధం దర్గాకు చేరుకోనుంది. అదే రోజు రాత్రి ప్రత్యేకంగా ఖవాలి కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే ఈ నెల 7వ తేదీ శనివారం తెల్లవారుజామున షంషీర్ ఊరేగింపు ఆత్మకూరు వీధి నుంచి ప్రారంభమై వినాయక సర్కిల్, బళ్ళారి



రోడ్డు, శాంతినగర్ మీదుగా సాగి తిరిగి హజరత్ సయ్యద్ జాఫర్ షావలి ఖాద్రీ దర్గాకు చేరుకుంటుంది. ఈ నెల 8వ తేదీ ఆదివారం జియారత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్గాను దర్శించుకోవాలని వారు కోరారు. ఈ మహోత్సవాలను హిందూ ముస్లిం మత విభేదాలు లేకుండా సౌహార్ద వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వైద్య సేవలు, భద్రతతదితరఅన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దర్గానుదర్శించుకొనిఉరుసుమహోత్సవా లను విజయవంతంచేయాలనినిర్వాహకులులడ్డు మహమ్మద్ షఫీ, చమ్మ అహ్మద్ ఖాన్, అల్లాబకాష్, ఇబ్రహీం, నిజాముద్దీన్, అబ్దుల్ గఫూర్, ఇక్బాల్, సులేమాన్, ఆత్మకూరువీధియువకులు తదితరులు పిలుపునిచ్చారు.

# స్పర్శ కార్యక్రమం (కుష్టు వ్యాధి)పైన అవగాహన

**గాండ్లపెంట ఫిబ్రవరి 5 (మనంన్యూస్):** స్పర్శ (కుష్టు వ్యాధి) పైన, 104 ఆరోగ్యరథం సేవల పై అవగాహన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాండ్లపెంట పరిధిలోని సోమయాజులపల్లి నందు వైద్యాధికారి డాక్టర్ బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో స్పర్శ కార్యక్రమము కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించుచు కుష్టు వ్యాధి లక్షణాలు – తెల్లని రాగి రంగులో గల స్పర్శ లేని మచ్చలు, కాళు చేతులు తిమ్మిర్లు పట్టడం ఉంటే దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించ వలెనని , కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాలలో పూర్తిగా నయమవుతుందని తెలియ పరచి ,ప్రతిఒక్కరూ 104 ఆరోగ్యరథం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ 104 నందు గర్భవతులకు, బాలింతలకు అందించు సేవలు, వృద్ధులకు, పడక నుండి లేవలేని వారికి అందించు సేవలు, గ్రామములలో ప్రతి ఒక్కరికి అందించు వైద్య సేవలు గురించి తెలియ పరచుచూ ఉచిత వైద్య



పరీక్షలు, మందులు పంపిణీ, ఆరోగ్య విద్య తెలియపరిచి, ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాలు శుభ్రత పాటించవలెనని కాలానుగుణ వ్యాధులపట్ల జాగ్రత్త వహించి , పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది అని తెలియపరచడమైనది, ఈకార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్ ఉపేంద్ర రెడ్డి, ఆరోగ్య కార్యకర్త శ్రీనివాసరెడ్డి, షక్సీన, అంగనవాడి టీచర్ అంజనమ్మ,ఆశా కార్యకర్తలు ఉమారాణి , భాగ్యమ్మ,శివమ్మ,104 సిబ్బంది కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

బిఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు



**రాయదుర్గం ఫిబ్రవరి 5 మనంన్యూస్ :** స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని నియోజకవర్గంలోని బిఎస్పీ పార్టీనాయకులకు ఆ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు చిందనూరు నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సన్నాహాలకు స్థానిక ఆ పార్టీ నాయకులతో పట్టణంలోని పార్టీ కార్యాలయం లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జోనల్ కన్వీనర్ హాజరయ్యారు. ఈసందర్భంగా చిందనూరు నాగరాజు రాష్ట్ర కార్యదర్శి జోనల్ కన్వీనర్ మాట్లాడుతూ త్వరలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అన్ని స్థానాల నుండి పోటీ చేస్తుందని బహుజనసమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. కావున అందరూ ఆయా స్థానికల్లో సమాయత్తం కావాలని ఎట్టి పరిస్థితుల్లో బిఎస్పీ సత్తా ఎన్నికల్లోచూపించాలనికచ్చితంగాగెలుపుదిశగామన ప్రయాణం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్లు నాగరాజు కృష్ణ అధ్యక్షుడు జయచంద్ర, గంగాధర ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్ హనుమంతు తిప్పే స్వామి మల్లేష్ కొల్లారి తిప్పేస్వామి హెచ్ హనుమంతు ప్రభాకర, శివకుమారు శివ మైలార సింహాద్రి హెచ్ నాగరాజు మళ్లీ మల్లేశప్ప పాల్గొన్నారు.

# కల్వర్టు మరమ్మతులకు నిధులు మంజూరు.. డేగల కృష్ణమూర్తి

**సింగనమల ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** సింగనమల మండలం కల్లుమడి నుంచి గుమ్మేపల్లి గ్రామానికి వచ్చే పి ఆర్ రోడ్డు కల్లుమడి గ్రామం వద్ద కల్వర్టు పూర్తిగా కూలిపోవడంతో గుమ్మేపల్లి కల్లుమడి గ్రామలప్రజలకు పూర్తి ఇబ్బంది కలగడంతో సమస్యను ఎంపీడీవో భాస్కర్ మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వా కార్యదర్శి డేగల కృష్ణమూర్తి సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ కి తెలియజేయగా వెంటనే స్పందించి సంబంధిత పంచాయతీరాజ్ డి ఈ క్రిష్ణ జ్యోతి ని కల్లుమడి గుమ్మేపల్లి రోడ్డు కల్వర్టు దెబ్బతిన్న ప్రదేశానికి పంపడం జరిగింది. దీనిపై డిఇ పరిశీలించి సమస్యను ఎమ్మెల్యేకి తెలియజేయగా 15వ ఆర్థిక సంఘం నిధులు క్రింద ( గ్రామపంచాయితీ నిధులు ) కల్వర్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామని రెండు రోజులలో సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ కల్లుమడి గుమ్మేపల్లి గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి ఈ కృష్ణ జ్యోతిరాష్ట్రపంచాయతీరాజ్ఛాంబర్కార్యనిర్వాహకకార్యదర్శి డేగల కృష్ణమూర్తి పంచాయతీ సచివాలయ సెక్రెటరీ నీలావతి కల్లుమడి కొండయ్య డేగల శ్రీనివాసులు భాస్కర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ఓడి చెరువు జనవరి 5 మనంన్యూస్ :** ఓడి చెరువు మండల కేంద్రంలోని సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని లేబర్ కోడ్స్ బుక్స్ విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకులు వి. వి.రమణ కుళ్లాయప్పఆధ్వర్యంలో లేబర్కోడ్స్ బుక్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లుగా తెచ్చిందన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునేహక్కుకోల్పోతారన్నారు. స్వతంత్రానికిముందుపోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించడం చాలా అన్యాయం అన్నారు. ఈ ప్రమాదకర కోడ్స్కువ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో నాగరాజు, శంకర, రాజు, పాల్గొన్నారు.



# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తో పాటు హంద్రీనీవా కోసం పోరాడాలి



### చలో పోతిరెడ్డిపాడు బహిరంగ సభలో జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు

**అనంతపురం.ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తో పాటు హంద్రీ నీవా కోసం పోరాటాలు చేయాలని అనంతపురం జిల్లా వైసిపిఅధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజక వర్గంలోని పోతిరెడ్డిపాడు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఇష్టా రాజ్యంగా ప్రాజెక్టులు నిర్మించి శ్రీశైలం ప్రాజెక్టులో 780 నుంచి 800 అడుగుల నీటిమట్టం నుంచే నీటిని తోడేస్తున్నారన్నారు. వైయస్ జగన్ సీఎం అయిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించి 800 అడుగుల నుంచే నీటిని తరలించేలా చర్యలు తీసుకున్నారన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 80000 క్యూసెక్కులకు పెంచిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. 2024 మే నెల వరకు రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు జరిగాయన్నారు. 2024 జూన్ 12న చంద్రబాబు సీఎం అయ్యాక రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపివేశారన్నారు. ఎన్జిటి అభ్యంత రాలతోనే పనులు ఆపే సారని అంతా అనుకున్నారని, కానీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో లోపాయికారి ఒప్పందంతోనే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రహస్యంగా నిలిపివేశారన్నది వాస్తవం అన్నారు. తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డియే చెప్పారన్నారు. మన కళ్ళ ముందరే, మనం ఎన్నుకున్న ముఖ్యమంత్రియే మనకు అన్యాయం చేస్తుంటే మనం చూస్తూ ఉండాలా? అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. మనకోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం తాగు, సాగునీరు అవసరాలకు రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును దివంగత ఎన్.టి. రామారావు 40 టీఎంసీలతో చేపడితే చంద్రబాబు సీఎం అయ్యాక దాన్ని 5 టీఎంసీలకు కుదించారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక 2005లో రాయలసీమలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా హంద్రీనీవా ను 40 టీఎంసీల సామర్థ్యంతో చేపట్టడం జరిగిందన్నారు. వైయస్ రాజ శేఖరరెడ్డి కృషితోనే 2012 నుంచి కృష్ణా జలాలు రాయల సీమకు వస్తున్నాయన్నారు. కానీ ఇప్పటికీ అనుకున్న మేరకు ఆయకట్టుకు నీటిని అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక హంద్రీనీవా సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కుల నుంచి 6300 పెంచుతూ నిర్ణయం తీసుకున్నారన్నారు.. టెండర్లు కూడా పూర్తయ్యాయన్నారు. చంద్రబాబు మరోసారి సీఎం అయ్యాక 6300 క్యూసెక్కులను తగ్గించి మరోసారి 3850 క్యూసెక్కులకే పరిమితం చేశారన్నారు. రూ. 690 కోట్లు ఖర్చుపెట్టి జీడిపల్లి వరకు తొలి దశ పనులు చేశారని, మరో రూ .2000 కోట్లు ఖర్చుపెట్టి కుప్పం వరకు లైనింగ్ పనులు చేపట్టారన్నారు. దీనివల్ల భవిష్యత్తులో హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే అవకాశం లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు తీసుకున్న ఈ



నిర్ణయం కారణంగా రాయలసీమ జిల్లాలకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు హంద్రీనీవా విస్తరణ పై కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయాలని అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. వైసిపి నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు ఈ విషయంపై ఓ నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ ప్రాజెక్టులపై రాయలసీమలోని ప్రజా ప్రతినిధులు అంతా కలిసిపోరాటం చేయాలన్నారు. శ్రీశైలం నుంచి హంద్రీనీవా ద్వారా 40రోజుల్లో 40 టీఎంసీలు తీసుకొచ్చేలా ఉద్యమం చేయాలన్నారు. ఇది జరగాలంటే 11 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా పనులు చేపట్టేలా ఉద్యమం జరగాలని తాను కోరుతున్నా నన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించని పక్షంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవా సామర్థ్యాన్ని పెంచే చర్యలు తీసుకుంటారన్నారు.

## పల్లెనిద్రలతో గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా ప్రజల్ని చైతన్యం చేస్తున్న పోలీసులు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పలు సమస్యాత్మక గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాలు

**అనంతపురం ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి :**

జిల్లా వ్యాప్తంగా పోలీసులు పలు సమస్యాత్మక గ్రామాలలో బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్ర మాలు నిర్వహించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా, అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్ల కుండా ప్రజల్ని చైతన్యం చేశారు. ఆయా గ్రామాల ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై గ్రామాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సమాజంలో జరుగు తున్న నేరాల గురించి, వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవ హరించాలని, తదితర విషయాలపై అవగాహన చేశారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, అక్రమ మద్యం, నాటు సారాల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోకం డన్నారు. వీటి కట్టడి కోసం చట్టం గట్టిగా పని చేస్తుందని ప్రజలకు పోలీసులు సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, వాటి బారిన పడకుండా ఎటు వంటి ముందు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా వ్యవహరించాలనే విషయాలను ప్రజలకు వివరించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పాటించ వలసిన రోడ్డు భద్రత నియమాలను ప్రజలకు తెలియజేసారు. హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించడం వలన కలిగే ఉపయోగాలను వివరిం చారు. మహిళలు, చిన్నారులకు అండగా తమ పోలీసు శాఖ ఉంటుందని, ఎవ్వరైనా పోలీసుల పట్ల అసభ్యకరంగా వ్యవహరించినా, వెంటపడి వేధించినా, నేరాలకు పాల్పడినా చట్టపరంగా కఠినమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శక్తి యాప్ వినియోగం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధమన్నారు. మద్యం మత్తులో వారు ఏదైనా నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని కనుక శాంతిభద్రత లను దృష్టిలో ఉంచుకొని నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100/112 నంబర్లకు కాల్ చేసి అందించాలని కోరారు. సమాచారం పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చెయ్యాలి

### – ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలి – ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు సిపిఐ మద్దతు

**రాయదుర్గం ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** నాలుగు లేబర్ కోడ్ ల రద్దు, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు మద్దతుగా నిలవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి సంజీవప్ప పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల నిరసన ఫిబ్రవరి 12 దేశాలతో సమ్మెకు సిపిఐ మద్దతు ఇస్తుందనితెలియజేశారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో తిప్పేస్వామి అధ్యక్షత నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఎండి సంజీవప్ప హాజరై మాట్లాడుతూ కార్మికులకు బానిసల్లాగా మార్చేలా ఉన్న నాలుగు లేబర్ కోట్లను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను అడ్డుకోవాలని ఆయన డిమాండ్



చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఇచ్చేందుకు సొంత గనులు కేటాయించాలని కార్మికులకు కనీస వేతనం26 వేలు చెల్లించాలని కోరారు. ముఖ్యంగా ఆశా,అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం వంటి స్కీం వర్కర్ల ప్రభుత్వ ఉద్యోగాల గుర్తించాలని సంజీవప్ప స్పష్టం చేశారు. అసంఘటిత రంగంలో ఆటో బిల్డింగ్ వర్కర్లు మరియు ఇన్సూరెన్స్‌తో కోడిన సమగ్ర చట్టం చేయాల్సిందిగా అవసరం ఉంది. విద్యుత్ విత్తన సవరణ బిల్లులను రద్దు చేయాలని రైతు పంటల గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధంచాలని కనీస పెన్షన్ 9 వేలు తక్కువ కాకుండా ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశసంపదనుపరిశ్రమలనుకార్పొరేట్ శక్తులైన ఆదానిఅంబానీలకుదాడదత్తం చేస్తోందని సామాన్య ప్రజల ప్రయోజనాలను గాలి వదిలేసిందని విమర్శించారు. ఈ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా కార్మిక రైతు సంఘాలు సారవత్రిక సమ్మెకు సిపిఐ పూర్తి మద్దతు ప్రతిస్తోంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున కార్యవర్గ సభ్యులు గౌస్ పీర్ తిప్పేస్వామి ఆంజనేయులు దుర్గన్న తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలకు పాల్పడవద్దు

**ఆత్మకూరు ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** రేషన్ షాప్‌డీలర్లుఅవకతవకలకుపాల్పడరాదని సివిల్ సప్లైఅధికారిలక్ష్మీదేవి డీలర్లను హెచ్చరిం చారు గురువారంమండల పరిధిలోని సనప రంగంపేట గ్రామాలలో రేషన్ షాప్ దుకాణా లను ఆకస్మికంగా తనిఖీచేశారు పంపిణీ పర్య వేక్షించితూకాలను పరిశీలించారు ప్రభుత్వం పేద ప్రజలను ఉద్దేశించివారికినిత్యవసర సరుకులు పంపిణీచేస్తుందన్నారుసక్రమంగాప్రజలకు అందించాలని ఆదేశించారుఈమె వెంట వీఆర్వో రాజశేఖర్ ఉన్నారు



# చేనేతను విస్మరించిన కేంద్ర బడ్జెట్...

### చేనేత పరిశ్రమకు తీవ్ర అన్యాయం

**సోమందేపల్లి టౌన్ ఫిబ్రవరి 5 మనంన్యూస్** : 2026 –27 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేత పరిశ్రమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణ స్వామి విమర్శించారు. దేశవ్యాప్తంగా 35 లక్షల చేనేత మగ్గాలు ఉన్నాయని చేనేత మీద ఆధారపడి ఎనిమిది కోట్ల మంది కార్మికులు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ జీవిస్తున్నారని సుమారుగా 51 లక్షల కోట్ల బడ్జెట్లో చేనేతకు 200 కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించడం చాలా దారుణమైన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ నానాటికి దిగజారి పోతోందని చేనేత పరిశ్రమలో పనులు లేక చాలీచాలని కూలీలు ఒక పక్క మరియు రంగులు, రసాయనాలు, పట్టు, నూలు, మరియు జరి ముడి సరుకు ధరలు నానాటికి ఆకాశమే హద్దుగా విపరీతంగా పెరిగిపోతుండడంతో మరో ప్రక్కన వారు తయారుచేసిన చీరలకు గిట్టుబాటు ధర లేక,చేనేత పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలు వారి జీవన పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. పెరిగిపోతున్న ముడి సరుకు ధరలను అదుపు చేయలేకపోగా బడ్జెట్లో కనీసం 10,000 కోట్లు



రూపాయలు అయినా కేటాయించవలసి ఉండగా నామమాత్రంగా 200 కోట్లు మాత్రమే కేటాయించి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. చేనేత కార్మికుడు చాలీచాలని కూలీలు అప్పుల బాధతో ఆత్మహత్యలు పరంపర కొనసాగుతుంటే కనీసం వారిని బ్రతికించి చేనేత పరిశ్రమను కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం, నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సభ్యులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సభ్యులు కొత్తపల్లి బెస్త కిష్టప్ప, శంకర పురుషోత్తం, దేవాంగం వెంకటేశులు, మరియు రంగేపల్లి రాజు పాల్గొనడం జరిగింది.

# రాయదుర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా : కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** రాబోవు రోజుల్లో రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధికి అసలు సిసలు చిరునామాగా మారుస్తానని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ప్రకటించారు. రాయదుర్గం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణంలో గురువారం నిర్వహించిన ఇంటిపట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన అనుభవం, దార్శనికత, వ్యక్తిగత పరిచయాలతో పాటు నిరంతరం శ్రమించేతత్వం నేడు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు దూసుకెళ్లేలా చేస్తున్నాయన్నారు. వీటితో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యతతో రాష్ట్రం సంక్షోభం నుంచి గట్టెక్కగలుగుతోందన్నారు. ఇతర దేశాల నుండి ఆంధ్ర రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వరదలా తరలిరావడం వెనుక వీరి కఠోర శ్రమ ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడం, పెట్టుబడిదారులను మెప్పించడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. కూటమి పాలనపై సంపూర్ణ విశ్వాసంతో వందల మంది రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్నారన్నారు. వీటి ద్వారా లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి,ఉద్యోగఅవకాశాలు పుష్కలంగా లభిస్తాయ న్నారు. మరోవైపు రాష్ట్రంలో మౌలిక వసతులు, రహదారులు, వ్యవసాయ, సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. ముఖ్యంగా పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, మహిళలకు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, అన్నదాతలకు పెట్టుబడి రాయితీ, తల్లికి వందనం పేరుతోచదువుకుంటున్న పిల్లలకు ఆర్థిక సహాయం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పక చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కలలుగన్న సంక్షేమ శ్రేయో రాజ్య స్థాపనలో భాగంగా ఇల్లులేని ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తుందన్నారు.అందులోభాగంగారాయదుర్గం నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 4126 మంది పేదలకు ఇళ్ల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను పంపిణీకి సిద్ధం చేశామన్నారు. ఈరోజే భారీ స్థాయిలో 3వేల మందికి పట్టాలు పంపిణీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనన్నారు. రాయదుర్గం నియోజకవర్గ సంక్షేమ చరిత్రలో ఈరోజు నిజంగా సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కాలవ హర్షం వ్యక్తపరిచారు. భవిష్యత్తులోపేదలకుపూర్తిస్థాయిలోశాశ్వత గృహ నిర్మాణం అమలు చేసి తీరతామన్నారు. రాయదుర్గాన్ని అన్ని విధాల పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. వైసీపీకి ఆ చిత్తశుద్ధి ఏదీ..? 2019 ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలను వైసీపీ ప్రభుత్వం నయవంచనకు గురిచేసిందని కాలవ ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో ఏనాడు జగన్ రెడ్డి ప్రజల అవసరాలు గుర్తించి అందుకు అనుగుణంగాపనులుచేపట్టలేదన్నారు. ప్రతి అడుగులోనూ స్వార్థం, రాజకీయ లబ్ధి, వ్యక్తిగత ప్రయోజనాలనే అప్పట్లో జగన్మోహన్ రెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు చూసుకున్నారన్నారు. రైతుల పట్ల సీమ ప్రయోజనాల పట్ల సీమ భవిష్యత్తు పట్ల ఏనాడు ఆలోచించిన పాపాన పోలేదన్నారు. బలితెగింపు రాజకీయాలతో పబ్బం గడుపుకుంటూ కాలయాపన చేస్తూ రాష్ట్రాన్ని ముఖ్యంగా రాయలసీమప్రాంతాన్నిమరింతవెనుకబాటుకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీమ వెనుకబాటును బూచిగా చూపుతూ తీరని ద్రోహం చేసిన ఈ నాయకులు నేడు కూటమి ప్రభుత్వంపై బురద చల్లటానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. 2017లో గత టిడిపి ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో ప్రారంభించిన హంద్రీనీవా విస్తరణ పనులను జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తిగా ఆపివేసిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా గడిచిన ఆరున్నర ఏళ్ల కాలంలో సుమారు 20వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయగా, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే వ్యయం చేశానన్నారు. సీమ ద్రోహులుగా మిగిలిపోయిన వైసీపీ వారిని ఒకసారి గెలిపించినందుకే రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయేలా చేశారన్నారు. దుర్మార్గ రాజకీయ చరిత్ర కలిగిన వైకాపా నేతల పట్ల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. రాజకీయ పబ్బం గడుపుకొనే వైకాపా నేతలను మరోసారి క్షమించే స్థితిలో సీమ ప్రజలు లేరనిజోష్యం చెప్పారు. మా మంచి దేవుడు చంద్రబాబు... రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో చంద్రబాబు నోటివెంట లేదన్న





మాట ఇప్పటివరకు వినలేదన్నారు. గత టిడిపి పాలనలో అయినా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నైనా రాయదుర్గంప్రాంతంపై ఆయనకు ఎనలేని ప్రేమ, మమకారం, ఆప్యాయత కొనసాగుతున్నాయన్నారు. తాను ఎప్పుడూ ఏ ఫైల్ తీసుకెళ్లిన మంజూరు చేస్తూ వస్తున్నారన్నారు. సంబంధిత అధికారులకు కూడా తన పనులు ఏమైనా ఉంటే త్వరగాచేసి పంపమని ఆదేశాలు ఇస్తున్నారన్నారు. తనపట్ల ఆయన చూపుతున్న ఆప్యాయత ఎన్నటికీ మరచిపోలేనన్నారు. ఆయన నాయకత్వంలో పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లో దేవుడికి దండం పెట్టుకునే సమయంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి సుదీర్ఘ కాలం పాటు కొనసాగేలాపేదలుప్రార్థించాలన్నారు. ప్రజల సహకారం తోఆయనరాష్ట్రానికిమరెంతోసేవ చేయాలని కోరుకోవాలని ఎమ్మెల్యే కాలవ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొడిసెలపల్లి హనుమంత రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టరులు నాగల్లీ రాజు, పోరాళ్ల పురుషోత్తం, ఉప్పరఆనంద్,పట్టణ టిడిపి అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు లాలేప్ప, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మండలాల కన్వీనర్లు కాలవ సనన్న, మోహన్ రెడ్డి, వన్నారెడ్డి, బలరామి రెడ్డి, హనుమంతుతో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల వెంకటేశులు, కడ్డిపూడి మహబూబ్ బాషా, పూజారి శివప్రసాద్, కౌన్సిలర్ పద్మావతి, ప్రశాంతి, బండి భారతి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మహిళలు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎవరబ్బ జాగీరు కృష్ణా జలాలు..!

- శ్రీశైలం డ్యాంకు భూములు కోల్పోయింది రాయలసీమ
- కృష్ణా జలాలపై అత్యధిక భూములున్నది రాయలసీమవే..!
- పోతిరెడ్డిపాడు నుంచి పోరాటం మొదలు పెడదాం.. వైసిపి నేత,రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం ఫిబ్రవరి 05 మనం న్యూస్ ప్రతినిధి :** కృష్ణా జలాలు రాయలసీమ హక్కుయని, ఎవరబ్బ జాకీరు కాదని వైసిపి నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం జరిగిన పోతిరెడ్డిపాడు బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కృష్ణా జలాలపై అత్యధిక భూములు రాయలసీమవేనని అన్నారు. శ్రీశైలం డ్యామ్ కు భూములు కోల్పోయింది కూడా రాయలసీమవేనని అన్నారు. కనుక కృష్ణా జలాల కోసం పోరాటాలు చేయాలన్నారు. పాదయాత్రలు చేయాలన్నారు.పార్టీలకు అతీతంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెంట నడవాలన్నారు. గోదావరిబనకచెర్ల లాంటి ప్రాజెక్టును ప్రతిపాదించడం అన్యాయమన్నారు .మళ్లీ జగనన్న వస్తేనే సాగునీటిపై మనకు హక్కులు వస్తాయన్నారు.మహానేత పుణ్యంతోనే అనంతపురం జిల్లాలో మనం నీళ్లు చూస్తున్నామన్నారు.అభివృద్ధి ముసుగులో అమరావతిలో చంద్రబాబు దోపిడీ చేస్తున్నారని, 7 లక్షల కోట్లు దోపిడీకి పన్నాగం పన్నారన్నారు. గాలేరునగరి, హంద్రీనీవా, ఎస్ఆర్‌బీసీ, తెలుగుగంగ ప్రాజెక్టులను పూర్తి చేయాలని మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కలలు కన్నారన్నారు. ఆయన పుణ్యంతోనే అనంతపురం జిల్లాలో మనం నీళ్లు చూస్తున్నామన్నారు. ఆయన వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ప్రాజెక్టులు ఊపందుకున్నాయన్నారు. అంతమాత్రాన నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేయలేదన్నారు.. అన్నదమ్ముల్లా బేషజాలు లేకుండా కలిసి బతుకుదాం అన్నారని, ఆ ప్రాంతానికి నీటి ప్రాజెక్టులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆయన చనిపోయిన తర్వాత ఏరోజూ ప్రాజెక్టుల గురించి, రైతుల గురించి ఆలోచించని చంద్రబాబు రాయలసీమపై కక్షగట్టి ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల పనులు జరగకుండా ఆపుతూ వచ్చాదన్నారు. చంద్రబాబుతో కుమ్మక్కై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఆపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటున్నారన్నారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య ఉండాలి కాబట్టి బయటకు చెప్పలేదంటున్నారన్నారు.శ్రీశైలం డ్యాంపైనున్న నీటిని తెలంగాణకు అప్పగిస్తామని సీఎం చంద్రబాబు, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతున్నారన్నారు. రాయలసీమ కోసం గోదావరిబనకచెర్ల ప్రాజెక్టును కొత్తగా తీసుకొస్తారన్న వార్తలు వెలువడుతున్నాయాన్నారు.పోలవరం ప్రాజెక్టు డీపీఆర్ అప్రూవ్ కాగానే ఎగువ రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ 88 టీఎంసీల పోలవరం కుడికాలువ నుంచి కృష్ణా బేసిన్‌లోకి వస్తున్నాయో అందులో 44 శాతం తమకు హక్కులు ఉన్నాయంటూ డీపీఆర్ చేసుకుని అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నారన్నారు. తెలంగాణలో అప్పటిదాకా ఎలాంటి అప్రూవ్ లేని పాలమూరు రంగారెడ్డి, దిండి ప్రాజెక్టులకు హక్కు కల్పించాలంటూ సీడబ్ల్యూసీకి వారు నివేదిక ఇచ్చారన్నారు. నేడు గోదావరి బనకచెర్ల ప్రాజెక్టుకు 200 టీఎంసీలు తరలిస్తామంటే, గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు మళ్లీ 88 టీఎంసీలు తమకు హక్కు కల్పించాలంటూ కర్నాటక నుంచి వచ్చే తుంగభద్ర జలాలను ఆపే పరిస్థితి ఉంటుందన్నారు.గోదావరి బేసిన్ వాటర్‌ను కృష్ణా బేసిన్‌కు తరలిస్తే ఎగువ రాష్ట్రాలకు హక్కులొస్తాయని, కనుక ముందుగా కృష్ణా, తుంగభద్ర నదులపై మనం నిర్మించాల్సిన ప్రాజెక్టులు, తవ్వాల్సిన కాలువలు, ఇవ్వాల్సిన ఆయకట్టు సంపూర్ణంగా నిర్మాణం పూర్తయ్యేదాకా కడుపుకు అన్నం తినేవాడెవడూ ఇలాంటి గోదావరిబనకచెర్ల లాంటి ప్రాజెక్టును ప్రతిపాదించడన్నారు.వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి హయాంలోనే డీపీఆర్ అయిందన్నారు. కానీ శ్రీశైలం డ్యాం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 10 లక్షల ఎకరాలకు సాగునీరు, గాలేరునగరి నుంచి హంద్రీనీవా చివరి జలాలైన చిత్తూరు జిల్లాకు 20 టీఎంసీల నీరు ఇచ్చే ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి, గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తయిన తర్వాతనే గోదావరిబనకచెర్ల చేపట్టాలన్నారు., వెలిగొండను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లా చేయాలనేది జగన్ ఆలోచనయని అన్నారు.దిగువన ఉన్న నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీళ్లివ్వాల్సిందే, కానీ నాగార్జు సాగర్‌కు దిగువనున్న మూసి, మున్నేరు, పాలేరు, వైరా నుంచి వచ్చే నీటిని ఉపయోగించుకుంటే కృష్ణా డెల్టాకు ఎలాంటి ఇబ్బందిఉండదన్నారు. ఎగువనున్న రాయలసీమ ప్రాంతానికే ప్రాజెక్టుల అవసరమన్నారు. రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలన్నారు. అలాగే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని, రాయలసీమ ప్రాంతానికి ఎగువ నుంచి నీళ్లు తీసుకెళ్తుంటే చూస్తూ ఊరుకోవాలా?అని ఆయన ప్రశ్నించారు. అందుకే ఎగువ ప్రాంతం నుంచి నీళ్లు తీసుకొచ్చేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు వైఎస్ జగన్‌మొహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. పాలమూరు, దిండి ప్రాజెక్టుల నుంచి రోజూ రెండు టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంటే, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ప్రతి రోజూ మూడు టీఎంసీల నీళ్లు తీసుకొచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు.అలాంటి జగనన్నకు రాయలసీమ నుంచి సీట్లు ఇవ్వలేదన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు ఒంగోలు, నెల్లూరు జిల్లాల ప్రాంతాల్లో శ్రీశైలం ఆధారిత ప్రాజెక్టుల పట్ల చిత్తశుద్ధి ఉన్నది వైఎస్ కుటుంబానికేనని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి మొదలుపెట్టిన ప్రాజెక్టులన్నీ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేస్తారన్నారు. కనుక మరోమారు వైఎస్ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుని పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుందామని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.



# సిఎస్ఆర్ ఫండింగ్ కింద పోలీసు శాఖకు వాహనాలు...



**-ముఖ్యమంత్రి, డిజిపి ఆదేశాలతో ప్రజలకు మరింత సేవలు...**

**-శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ కి వాహనాలు అందజేసిన ఎమ్మెల్యే , మాజీ మంత్రి**




**పుట్టపర్తి పిబ్రవరి 05 మనం న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ సబ్ డివిజన్ శాఖకు సిఎస్ఆర్ ఫండింగ్ కింద రూ,75. లక్షలతో 5, వాహనాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతుల మీదుగా పోలీసులకు అందజేశారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో వాహనాలకు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ , ఎమ్మెల్యే ,మాజీమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని ప్రారంభించారు . అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో పోలీసు స్టేషన్లకు సంబంధించి వాహనాలు పాతవి అయినందున ఏవైనా ఘటనలు జరిగినప్పుడు అక్కడికి వెళ్లి వచ్చేందుకు ఆలస్యం జరిగేదన్నారు. అత్యవసర సమయంలో మారుమూల ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండేదన్నారు. ఈ సమస్యను గుర్తించి పుట్టపర్తి నియోజకవర్గంలో పోలీసు శాఖకు వాహనాలు కావాలని ఎమ్మెల్యే సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే స్పందించి 5 వాహనాలను పోలీసు శాఖకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం, డిజిపి మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా, ప్రజలకు పోలీసు సేవలు మరింత మెరుగ్గా అందించేలా కృషి చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ అధికారులు కూడా ఒక మోటివేషన్ లా భావించి అందుబాటులోకి వచ్చిన వాహనాలను సద్వినియోగం చేసుకుని సమయం వృధా కాకుండా సకాలంలో ప్రజల సమస్యల పట్ల స్పందించాలని సూచించారు. పోలీసుల సేవలనుఆమె ప్రశంసించారు . ఈ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ24/7 ప్రజలకు అందుబాటులో ఉంటూ అవిశ్రాంత సేవలు అందించడంలో పోలీసు యంత్రాంగం చేస్తున్న సేవలో పాలుపంచుకునేలా ఈ వాహనాలను అందజేయడం సంతోషంగా ఉందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలకు దేశ విదేశాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చినా, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అంకితభావంతో పనిచేసి దేశవ్యాప్తంగా జిల్లాకు మంచి పేరు తీసుకురావడంలో జిల్లా ఎస్పీ పోలీసుల కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొ న్నారు. ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు రావడం, స్వయంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి , సత్యసాయి జయంతి ఉత్సవాలు విజయవంతం చేశారని ప్రశంసించడంలో పోలీసుల సేవలు వెలకట్టలేనివి అన్నారు. వీఐపీలు, వీవీఐపీలు విచ్చేసినా సత్య సాయి శతజయంతి ఉత్సవాలు విజయవంతం చేయడంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో పోలీసులు పనిచేసిన తీరును ఎమ్మెల్యే ప్రశంసించారు.నూతన వాహనాల అందజేయడం వల్ల సకాలంలో పోలీసుల సేవలు ప్రజలకు మరింత మెరుగ్గా అందుతాయన్నారు. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించే పోలీసు, వైద్య శాఖలకు సమాచారం ఇవ్వగలిగితే గోల్డెన్ అవర్ లో వారు స్పందించి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పోలీసు వ్యవస్థ అనేది ఎంతో కీలకమైనదని నిత్యం ఎక్కడ ఏ ప్రమాదం కానీ ఫ్యాక్షన్ గొడవలు కానీ ఉత్సవాలు కానీ జరిగినా మొదట ఉండేది పోలీసులే అన్నారు. జిల్లా ఎస్పీ ఏ ప్రాంతాలలో విధులు నిర్వహించిన అక్కడ ప్రజల ప్రశాంతంగా ఉండాలని ఆకాంక్ష కలిగిన వారిని అదేవిధంగా సత్యసాయి జిల్లాను కూడా ప్రశాంతమైన వాతావరణంలో నడిపిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ వారికి వాహనాలు సమకూర్చిన ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రాజీవ్ , బిల్డర్ కిట్టు, సాయి కుమార్, ప్రదీప్, భువనేశ్వర్ రెడ్డిలను జిల్లా ఎస్పీ ,ఎమ్మెల్యే, మాజీ మంత్రి లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పోలీసు వాహనాలను సమకూర్చేందుకు మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు,ఎమ్మెల్యే, పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, డి.ఎస్.పి విజయ్ కుమార్, ఎస్ బి సి ఐ వెంకటేశ్వర్లు,, సి ఐ లు శ్రీనివాసులు ,సురేష్, మారుతి శంకర్, నరేందర్ రెడ్డి ,లక్ష్మీకాంత్ రెడ్డి, లు వలి, మహేష్, రవికుమార్, ఎస్సైలు కూటమి నాయకులు, పత్తి చంద్రశేఖర్ ,కొండమరాజు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీర దృఢత్వానికి దోహదం

**-విద్యార్థులు క్రీడా పరికరాలను చేసుకోవాలి.**



**కుందుర్పి, ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** సమాజంలో విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలును చాలా చక్కగా దోహదపడతా యని, ఈ క్రీడా పరికరాలను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిసి, తిమ్మప్ప పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక, మరియు ఉన్నత పాఠశాలలకు ఎపి రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు పరికరాలు ను మంజూరు చేసినదని తెలిపారు.ఈక్రమంలనే ఈ క్రీడా పరికరాలను విద్యార్థులు కు అందజేసినారు.తద్వార ప్రధానోపాధ్యాయులు బి సి, తిమ్మప్ప, లక్ష్మన్న, శివప్రసాద్, మరియు అపిలేపల్లి పాఠశాల ఉపాధ్యాయులు, రాజ, యర్రగుంట, ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.. క్రీడా పరికరాలు చిన్న పిల్లలకు అందించడం వలన శారీరకంగా ,మానసికంగా చాలా దోహద పడేలా ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ,ఏఎన్ఎం, సంక్షేమం అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు బీజేపీలో చేరిక



**కళ్యాణదుర్గం టౌన్ ఫిబ్రవరి 05 మనం న్యూస్ :** బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీ కొనకొండ్ల రాజేష్ సమక్షంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తలారి కిష్టప్ప గృహంలో భారతీయ జనతా పార్టీలోకి చేరిన యువకులు కే . రాజేష్ మరియు కె. సాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి , బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీ కడపం దామోదర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ రెడ్డి, అనంతపురం జిల్లా సీనియర్ నాయకులు బంగారు మల్ల రెడ్డి, కిసాన్ మోర్చా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

## గ్రామాభివృద్ధిపై పంచాయతీ అధికారుల దృష్టి అవసరం...

**- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్...**



**గోరంట్ల ఫిబ్రవరి 5 మనం న్యూస్:** యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ప్రజల వివరాలను అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో పన్నుల వసూలుపై రెగ్యులర్‌గా సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న శానిటేషన్ పనుల్లో నాణ్యత తప్పనిసరిగా ఉండాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధి బాధ్యత పంచాయతీ రాజ్ శాఖపై ఉందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు.రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మందలపల్లి గ్రామ పంచాయతీని సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలు, అక్షర ఆంధ్రా సెంటర్లు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఈ విషయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌తో పాటు గోరంట్ల మండలం ఎంపీడీవో ప్రత్యేక పర్యవేక్షణ వహించాలని సూచించారు.



## కలెక్టరేట్‌లో పశు ఔషధి కేంద్రాలపై జిల్లా మొదటి సాంకేతిక కమిటీ సమావేశం

**పుట్టపర్తి ఫిబ్రవరి 5 మనం న్యూస్:** పుట్టపర్తి కలెక్టరేట్లో గురువారం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధ్యక్షతన పశు ఔషధి కేంద్రాలపై జిల్లా మొదటి సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ , భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో పశు ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. రైతులు మరియు పశుపోషకులకు నాణ్యమైన పశు ఔషధాలు సకాలంలో అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాల అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా నొక్కి చెప్పారు.అలాగే జిల్లాలోని స్థానిక పరిస్థితులు, వ్యాధి ప్రబలత మరియు పశుసంపద అవసరాలను పరిగణలోకి తీసుకుని జిల్లాకు అనుగుణమైన అవసరమైన ఔషధాల జాబితాను సిద్ధం చేయడానికి వెటర్నరీ వైద్యుల ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.కేంద్ర పశుసంవర్ధక – పాడి పరిశ్రమి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతియా పశు వ్యాదుల నియంత్రన పథకం కింద పశు ఔషాది కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టుజిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ప్రకటించారు. వీటితో నాన్యమైన జెనరిక్ పశు ఔషాదలు చౌక ధరలకే అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి, జిల్లా సహకార అధికారి, ఔషధ నియంత్రణ శాఖ సహాయ సంచాలకులు మరియు జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడెల్ అధికారి,పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## వయోజన విద్యతో సామాజిక మార్పు సాధ్యం

-జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్...

**పుట్టపర్తి , ఫిబ్రవరి 5 మనం న్యూస్:** గురువారం రాత్రి పుట్టపర్తి లోని ఇంద్రప్రస్థ(గోకులం ) వీధిలో నిర్వహిస్తున్న వయోజన విద్యా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ తీరును పరిశీలించి, అభ్యాసకులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. ప్రతిరోజూ తరగతులకు హాజరై చదువుతోపాటు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను కూడా అవగాహన చేసుకోవాలని, తద్వారా ఎలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. చదువు వల్ల ప్రతి వ్యక్తికి సమాజంలో గౌరవం పెరుగుతుందని, జీవనంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. అలాగే తమ కుటుంబాలలోని పిల్లలకు కూడా చదువు ప్రాధాన్యతను తెలియజేస్తూ, కలెక్టర్ గారు అభ్యాసకులకు నోట్‌బుక్‌లు, పెన్నులు ఇచ్చి మంచి భవిష్యత్తు కోసం ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో , సత్యసాయి జిల్లా నోడల్ ఆఫీసర్ ఈ. జనార్ధన్ గౌడ్, వయోజన విద్యా సూపర్వైజర్లు, ,స్వచ్ఛ భారత్ ఎంసీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రభావశీలులుగా అవార్డు అందుకున్న కెయస్కె సునీల్, రఫీ

- ఘనంగా సన్మానించిన గుత్తి వర్కింగ్ జర్నలిస్టులు.



**గుత్తి ఫిబ్రవరి 05 ( మనం న్యూస్):** అనంత ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో జనవరి 31న నిర్వహించిన ఎనిమిదవ అనంత లఘు చిత్ర పురస్కారాల కార్యక్రమంలో, సామాజిక మాధ్యమాలైన ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ ద్వారా ప్రజలను ఆకట్టుకునే విధంగా వీడియోలు, సందేశాలు అందిస్తూ విశేష ఆదరణ పొందిన గుత్తి పట్టణానికి చెందిన కె.యస్.కె. సునీల్ కుమార్, రఫీకి సోషల్ మీడియా ప్రభావశీలి పురస్కారాలు లభించాయి. ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న సునీల్, రఫీలను గురువారం గుత్తి మండల వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలతో పాటు సీనియర్ జర్నలిస్ట్ తన్నీరు శ్రీనివాసులకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, తక్కువ సమయంలోనే గుత్తి మండలంలో అన్ని సామాజిక మాధ్యమాల్లో విశేష గుర్తింపు సాధించి ఉత్తమ పురస్కారాలు అందుకున్న రఫీ, సునీల్‌లు భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలు, గౌరవాలు అందుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు. అవార్డు గ్రహీతలు రఫీ, సునీల్‌లు మాట్లాడుతూ, తమ సేవలను గుర్తించి పురస్కారాలు అందించి, సన్మానించిన గుత్తి మండల వర్కింగ్ జర్నలిస్టు మిత్రులకు, అలాగే గుత్తిలో తమను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా గుత్తి మండల ఉత్తమ సోషల్ మీడియా పురస్కార గ్రహీతలను జనసేన నాయకులు కూడా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గుత్తి మండల వర్కింగ్ జర్నలిస్టులు గోవిందరాజులు, మస్తానప్ప, తన్నీరు శ్రీనివాసులు, రమేష్, రామకృష్ణ, విశ్వనాథ్ రావు, రఫీక్, బాబి, సునీల్ కుమార్, నరేష్, షేక్షావలి, జలీల్, రాజు, భరత్, పెద్దయ్య, నిజాముద్దీన్, గద్దల మోహన్ బాబు, అలాగే జనసేన నాయకులు పాటిల్ సురేష్, వెంకటేష్, ఓబులేసు, వెంకటపతి, నాగరంగ ప్రసాద్ పాల్గొన్నారు.

## పీఆర్సీ, 29% ఐ.ఆర్ విడుదల చేయాలి

-ఎమ్మెల్యే కందికుంటకు యూటీఎఫ్ నాయకత్వం వినతి



**కదిరి, ఫిబ్రవరి 5(మనంన్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆశగా ఎదురుచూస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక అంశాలలో తీవ్ర అన్యాయం జరిగిందని, వివిధ రకాల బకాయిలు రూ 25వేల కోట్ల మేరకు పేరుకు పోయిన నేపథ్యంలో యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, రవివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో యూ.టి.ఎఫ్ కదిరి డివిజన్ నాయకత్వం గౌరవ కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కి వచ్చే బడ్జెట్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం నిధులు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 2 సంవత్సరాలు గడిచిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. అడపదడపా కొన్ని బకాయిలు చెల్లించడం తప్పా మా సమస్యలు తీరలేదన్నారు. దీపావళి కానుకగా ఒక డి.ఏ తో సరిపెట్టారని, సంక్రాంతి కానుకగా రూ1100కోట్లు డీఏ బకాయిలు జమ కాలేదన్నారు. అన్నింటికీ మించి ఉద్యోగులకు 12 వ పీఆర్సీ 01.07.2023 నుండి అమలు కావాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం 12 వ పీఆర్సీ కమిషన్ నియమించినా ప్రభుత్వం మారడంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారన్నారు. వారు రాజీనామా చేసి 18 నెలలు గడిచినా ఇంకా కొత్త కమిషనర్ ను నియమించ లేదన్నారు. ఇప్పటికే 30 నెలల పాటు రావాల్సిన పీఆర్సీ ప్రయోజనాలు కోల్పోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. రిటైర్డు అయిన వారికి 18 నెలల కాలంగా గ్రాట్యుటీ, లీవు ఎన్కాష్మెంట్ చెల్లించడం లేదన్నారు. వీటన్నింటి నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లలో అసంతృప్తి రోజు రోజుకూ పెరుగుతుందన్నారు. ఇది మరింతగా పెరగకుండా ప్రభుత్వం సకాలంలో స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, జిల్లా మున్సిపల్ కమిటీ కన్వీనర్ మధుసూదన్, జిల్లా క్రీడల కమిటీ కన్వీనర్ ఆజమ్ బాషా, జిల్లా సిపిఎస్ సబ్ కమిటీ కో కన్వీనర్ సునీల్ కుమార్, యుటిఎఫ్ నాయకుడు రెడ్డి రాజేష్, హనీఫ్, నాగరాజు,భార్గవ్, నజీర్, బ్రహ్మేంద్ర, ఖాజా మోహియోద్దీన్,రమణా నాయక్, ఖాదర్ బాషా, లక్ష్మీప్రసాద్,నారాయణ రెడ్డి,శివ , రామ సుబ్బయ్య ,చంద్ర శేఖర్,మనోహర్, బాలాజీ నాయక్, షరీఫ్, టీవీన్ రమేష్, ఖాజాపీర్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలలో జైన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

-విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన ఉమామహేశ్వర్

**కదిరి, ఫిబ్రవరి 05(మనంన్యూస్):**విశాఖపట్నం స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జనవరి 30, ఫిబ్రవరి 1 వ తేదీలలో యునైటెడ్ షాటోఖాన్ కరాటే దు ఇండియా,మహిరా షాటోఖాన్ కరాటే దు ఇండియా టోర్నమెంట్ ఆర్గనైజర్స్ హైదర్ అలీ,తాజుద్దీన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ చాంపియన్షిప్ పోటీలకు ఇండియా,నేపాల్,భూటాన్, దేశాల నుండి క్రీడాకారులు గురువారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ విద్యార్థులకు కరాటే వల్ల కలుగు లాభాలను విద్యార్థులకు తెలియజేశారు.



ఈ పోటీలలో కదిరి పట్టణంలోని జైన్ పాఠశాల విద్యార్థులు కట, కుమితే విభాగాలలో పాల్గొని 3 బంగారు,1 రజిత,2 కాంశ్య పతకాలు సాధించారు వివరాలు రిదా ముస్కాన్ 2 బంగారు పతకాలను, మోమిన్ షేక్ రబ్బాన్ 1 బంగారు,1 రజత పతకాలను, జీమిద్దీన్ 2 కాంశ్య పతకాలను సాధించారు. ఈ కార్యక్రమంలో పథకాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు కరాటే మాస్టర్ షాకీర్ కి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వర్, ఉప ప్రధానోపాధ్యాయులు ఫరూక్ బాషా, కోఆర్డినేటర్లు బాలాజీ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అభినందనలు తెలియజేశారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలో కొనసాగించాలి

**గుత్తి ఫిబ్రవరి 05 ( మనం న్యూస్ ):** గుత్తి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి నిర్మల మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోని కొనసాగించాలని కొత్తగా వచ్చిన విబి జిరాంజి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు గ్రామీణ పేదలకు పని హక్కును కల్పించిన గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం ఈ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించింది గ్రామంలో అభివృద్ధికి తోడ్పడింది పురుషులతోపాటు మహిళలకు సమాన వేతనం ఇచ్చింది వికలాంగులకు పనులు కల్పించింది పని ప్రదేశాల్లో కనీస వసతులు ఏర్పాటు చేసింది శ్రమకు గౌరవాన్ని ఇచ్చింది వ్యవసాయ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి తోడ్పడింది ఇప్పుడు వచ్చిన విబి జిరాంజి చట్టం పేదలకు పని హక్కును కాల రాసిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ చట్టం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ ఐ హనుమాన్ ప్రసాద్‌కి అందజేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చందు, సిపిఎం కార్యకర్తలు సావిత్రి ,రవి,బాలగిరి ,నాగరత్నమ్మ, నారాయణస్వామి,శీను, మారి తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యమే మహాభాగ్యం...

# అవగాహనతోనే మానసిక ఆరోగ్యం

-మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేన్నయినా సాధించగలడు

- విశ్రాంత ఉపాధ్యాయులు రఘురాం రెడ్డి...

**గోరంట్ల ఫిబ్రవరి 5 మనం న్యూస్:** మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేన్నయినా సాధించగలుగుతాడు. ఆరోగ్యమంటే కేవలం శారీరక ఆరోగ్యమే కాదు. మానసిక ఆరోగ్యం కూడా. మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం మరెంతో కీలకమని రిటైర్డ్ ఉపాధ్యాయులు రఘురాం రెడ్డి పేర్కొన్నారు. గోరంట్లలో గురువారం విశ్రాంత ఉపాధ్యాయ భవనంలో ఆరోగ్యానికి సంబంధించిన త్రాగునీరు మినరల్ వాటర్ ప్యూర్ అయోనియా, మరియు క్యూర్ సెల్ గురించి విశ్రాంతి ఉపాధ్యాయులు రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి నుండి విచ్చేసిన నిపుణులైన డాక్టర్లు చే ఇండియన్ మెడికల్ సర్టిఫై చేసిన ఈ ప్రోడక్ట్ గురించి ఎలా ఉపయోగపడుతుందో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులు రఘురాంరెడ్డి మాట్లాడుతూ సమయానికి, ఆరోగ్యానికి, బంధాలకు విలువ కట్టలేం.అవి ఎంతటి విలువైనవో వాటిని కోల్పోయినప్పుడే బాగా అర్థమవుతుంది. నేటి సమాజంలో చాలామందికి మానసిక ఆరోగ్యంపై అవగాహన ఉండటం లేదు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విలువైన జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. మరికొందరు గాడి తప్పిన జీవనంలో ఒత్తిళ్లకు తాళలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారని. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం, ప్రతి ఎనిమిది మందిలో ఒకరు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని ఆరోగ్యం పై అవగాహన రిటైర్డ్ ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ సర్టిఫై చేసిన స్వచ్ఛమైన అయోనియా ప్రోడక్ట్ గురించి ఎలా ఉపయోగపడుతుందో తిరుపతి నుంచి.బృందం సవివరంగా వివరించింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆ సదస్సుకి తిరుపతి నుంచి వచ్చిన వారు. శ్రీనివాసులు రవిచంద్ర.శ్యామల. మునిరాజు.. గోరంట్ల డాక్టర్ బాషా, బాబా తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమకు వైఎస్ఆర్, జగన్ చేసింది శూన్యం

-చంద్రబాబుతోనే రాయలసీమ రతనాలసీమగా మారస్తున్నారు
- జగన్మోహన్రెడ్డి కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం
- మీడియా సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, ఫ్రిబ్రవరి 05(మనం న్యూస్):** కృష్ణా నదిలో మిగులు జలాలు కోరబోమని వైఎస్ఆర్ బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ కు లేఖ రాసి రాయలసీమ రైతుల గొంతు కోస్తే, అప్పర్ భద్ర నిర్మిస్తున్నా జగన్ పట్టించుకోలేదు. కృష్ణా జలాల్లో 512 టీఎంసీల నీటిని కేసీఆర్ తో ఒప్పించి సంతకం చేయించి చంద్రబాబు సాధిస్తే... సెక్షన్ 3పై చర్చించేలా జగన్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్ లో వాదనలు వినిపించకుండా రాష్ట్రానికి ద్రోహం చేశారు. నేడు తెలంగాణ ప్రభుత్వం నీటి కేటాయింపులపై డిమాండ్ చేస్తుందంటే జగన్ నిర్లక్ష్యపు దోరణే కారణం. ఐదేళ్ల పాలనలో 102 సాగునీటి ప్రాజెక్టులను జగన్ రెడ్డి రద్దు చేసి సీమన ఎడారి చేశాడు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ.3,825 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించి రూ.900 కోట్ల మట్టి పనులు చేసుకొని బిల్లులు చెల్లించుకున్నారు. 2020లో ఎన్ జిటి ఆదేశాలు పనులు నిలిచిపోయాయి. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ లో సీమకు రూ.2 వేల కోట్లే ఖర్చు చేశారు. 2014-19 లో చంద్రబాబు ప్రభుత్వం రూ.12,011 కోట్లు, ఈ 19 నెలల్లో రూ.8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేస్తోంది. జగన్ ఇసుక దోపిడీకి అన్నమయ్య ప్రాజెక్టుకు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫించా డ్యామ్ దెబ్బతింది. అలగనూరు బ్యాకేజీ జలాశయం గట్టు క్రిందికి కుంగి పోయింది. సెప్టెంబర్ 2021 నుండి నీటి విడుదల ఆపివేయబడింది. గాలేరు-నగరి ప్రాజెక్టుకు కీలకమైన గోరుకల్లు జలాశయం నిర్వహణ ప్రమాదంలో పడింది. 5 సంవత్సరాలలో ఒక రూపాయి కూడా జగన్ రెడ్డి విడుదల చేయలేదు. అవుకు జలాశయం నిర్వహణను గాలికొదిలేశారు. ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు ఇవ్వకపోవడంతో తుంగభద్ర డ్యామ్ 19వ క్రెస్ట్ గేట్లు కొట్టుకుపోయాయి. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు గారి చొరవతో క్రాష్ ప్రోగ్రామ్ లాగా పనులు చేసి కేవలం 5 రోజుల్లో గేట్లను మరమత్తు చేయించారు. ఈ చర్య ద్వారా సుమారు 40 టీఎంసీల నీటిని కాపాడగలిగాం. ప్రస్తుత తుంగభద్ర క్రెస్ట్ గేట్ల రిమోట్ కంట్రోల్ సిస్టమ్ పనులు రూ.54.42 కోట్లతో కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం గోదావరిలో సముద్రంలో కలిసిపోతున్న సుమారు 3000 టీఎంసీల నీటిలో నుండి 200 టీఎంసీల నీటిని ఎత్తిపోయడం ద్వారా రాయలసీమ శాశ్వత అవసరాలను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం బొల్లాపల్లి జలాశయానికి 173 టీఎంసీల నీటిని నిల్వ చేయగల సామర్థ్యం కలిగి ఉంది, రాయలసీమ భవిష్యత్ అవసరాలను తీర్చడమే కాకుండా, రాయలసీమను రతనాల సీమగా చేయడమే చంద్రబాబు లక్ష్యం.



## శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయ
# 22 వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 05:** హిందూపురం పట్టణం బాలాజీనగర్ లో ( శ్రీనివాస్ టాకీస్ వెనుక భాగాన) వెలసిన శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయ 22 వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి, ఈ సందర్భంగా ఈనెల 5 నుండి7 తేదీ వరకు నిర్వహించే ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మొదటిరోజు గురువారం వేదమంత్రాలతో శ్రీ దేవి,భూదేవి, వెంకటరమణ స్వామి మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ఆశేష భక్తుల నడుమ వేదమంత్రాలతో తిరు మంజన సేవ,భగవత్ అనుజ్ఞ ఆరాధన,వాసుదేవా పుణ్యాహా వాచనం,రక్షా బంధన్, మత్స్య గ్రహణం, చక్రాబ్ధి మండల ఆరాధన, ప్రధాన కలశ స్థాపన, గణపతి హోమం, సుదర్శన హోమం, పూర్ణాహుతి హోమాలు నిర్వహించారు,మూడు రోజులపాటు ఆలయ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పి ఆర్ ఆర్ సుబ్రహ్మణ్యం, సెక్రటరీ ఎస్ పి ఆంజనేయులు, ట్రెజరర్ ప్రసాద్, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు జి ప్రకాష్ ,రామ క్రిష్టప్ప, ఎస్ ఎన్ ప్రసాద్ రెడ్డి, లాయర్ రాజా రత్నయ్య , రిటైర్డ్ ఎమ్మార్వో రత్నమయ్య టీచర్ రామకృష్ణ నామ్ రవి, డి ఆర్ వెంకటేష్ , భక్తాదులు పాల్గొన్నారు.





# హజరత్ సయ్యద్ జాఫర్ షావలి ఖాద్రీ దర్గా 346వ ఉరుసు మహోత్సవాలు ప్రారంభం

**రాయదుర్గం ఫిబ్రవరి 5 మనంన్యూస్:** పట్టణంలోని ఆత్మకూరు వీధిలో కొండపై ఉన్న హజరత్ సయ్యద్ జాఫర్ షావలి ఖాద్రీ దర్గాలో 346వ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 6వ తేదీ అనగా శుక్రవారం తెల్లవారుజామున గంధం దర్గాకు చేరుకోనుంది. అదే రోజు రాత్రి ప్రత్యేకంగా ఖవాలి కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే ఈ నెల 7వ తేదీ శనివారం తెల్లవారుజామున షంషీర్ ఊరేగింపు ఆత్మకూరు వీధి నుంచి ప్రారంభమై వినాయక సర్కిల్, బళ్ళారి రోడ్డు, శాంతినగర్ మీదుగా సాగి తిరిగి హజరత్ సయ్యద్ జాఫర్ షావలి ఖాద్రీ దర్గాకు చేరుకుంటుంది. ఈ నెల 8వ తేదీ ఆదివారం జియారత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్గాను దర్శించుకోవాలని వారు కోరారు. ఈ మహోత్సవాలను హిందూ--ముస్లిం మత విభేదాలు లేకుండా సౌహార్ద వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వైద్య సేవలు, భద్రత తదితర అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దర్గాను దర్శించి ఉరుసు మహోత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు లడ్డు మహమ్మద్ షఫీ, చమ్మ అహ్మద్ ఖాన్, అల్లాబకాష్, ఇబ్రహీం, నిజాముద్దీన్, అబ్దుల్ గఫూర్, ఇక్బాల్, సులేమాన్, ఆత్మకూరు వీధి యువకులు తదితరులు పిలుపునిచ్చారు.

# యూజీ సి నెట్ ఫలితాల్లో హిందూపురం వాసికి ఆల్ ఇండియా ర్యాంక్ 595



**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 05:** దేశ వ్యాప్తంగా నేషనల్, స్టేట్ యూనివర్సిటీ లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలకు నిర్వహించిన యూజీ సి నెట్ (నేషనల్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2025) పరీక్షా ఫలితాల్లో హిందూపురం పట్టణానికి సీనియర్ అధ్యాపకుడు ఆకుల రవి (595) ఆల్ ఇండియా ర్యాంక్ సాధించారు, ఈ సందర్భంగా మేనేజ్ మెంట్ విభాగంలో 97/49 శాతంతో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించి ఉన్నత ప్రతిభను కనబరిచారు. యూ జి సి నెట్ ఫలితాల్లో ఆకుల రవి ఆల్ ఇండియా ర్యాంక్ సాధించడంతో ఇటు అధ్యాపకులు.అటు పుర ప్రజలు ,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# బార్ల మద్యం పాలసీ లాటరీ ప్రక్రియ నిర్వహణ...




**పుట్టపర్తి పిబ్రవరి 05 మనం న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రోహిబిశాన్ మరియు ఎక్సైజ్ అధికారులు , బార్ లైసెన్స్ దరఖాస్తుదార్ల సమక్షంలో కలెక్టర్ కార్యాలయం లో లాటరీ ప్రక్రియ గురువారం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రెండు బార్లకు గాను ఒక బార్ కి 04 దరఖాస్తు చేసుకోవడంతో నలుగు నలుగురు దరఖాస్తు దార్లు లాటరీ ప్రక్రియ కు హాజరు అయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రోహిబిశాన్ మరియు ఎక్సైజ్ అధికారులు,బార్ లైసెన్స్ దరఖాస్తుదార్ల సమక్షంలో కలెక్టర్ కార్యాలయం లో లాటరీ ప్రక్రియ కొనసాగింది. ఇందులో ధర్మవరం టౌన్ లో ప్రకటింపబడిన రెండు బార్లకు గాను ఒక బార్ కి 04 దరఖాస్తు చేసుకోవడం , 4 దరఖాస్తు దార్లు లాటరీ ప్రక్రియ కు హాజరు కావడం జరిగింది. ఇందులో ధర్మవరం టౌన్ లో ప్రకటింప బడిన రెండు బార్లకు ఒక బార్ కి 04 దరఖాస్తురాగా దరఖాస్తు దార్లు లాటరీ ప్రక్రియ కు హాజరు అయ్యారు. ఈ లాటరీ లో డోలా రాజారెడ్డి సక్సెస్ ఫుల్ దరఖాస్తు దారుడు కాగా, రిజర్వ్ దరఖాస్తుదారుడుగా లక్ష్మీ నారాయణ నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అ ఎక్సైజ్ ఆఫీసర్ గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ బి. నరసింహులు, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీస్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలకు అవగాహన కార్యక్రమం

**నల్లచెరువు, ఫిబ్రవరి 05 మనం న్యూస్ :** మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నల్లచెరువులో బుధవారం మండల వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీలు,ల్యాబ్ టెక్నీషియన్లకు మండల అధికారులు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్ఎంపీలు పాటించాల్సిన నిబంధనలు, చేయవలసిన పనులు, చేయకూడని చర్యలపై అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సి ఉంటుందన్నారు.తమ కేంద్రాలలో తప్పనిసరిగా ప్రథమ చికిత్స కేంద్రంగా బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జారీ చేసిన ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ కలిగి ఉండటం తప్పనిసరని తెలిపారు. ఆలోపతి మెడిసిన్ క్లినిక్‌లను నిర్వహించరాదని,రోగులకు ఇంజక్షన్లు లేదా ఐవీ ద్రావకాలు అందించే అర్హత ఆర్ఎంపీలకు లేదని స్పష్టం చేశారు.తమ పేర్ల ముందు "డాక్టర్" అనే పదాన్ని ఉపయోగించరాదని, ప్రథమ చికిత్స కేంద్రాల్లో బెడ్స్, ఐవీ సెట్స్, స్టాండ్లు వంటి సదుపాయాలు ఉండకూడదని కఠినంగా సూచించారు.ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశానుసారం మార్గదర్శకాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల తహసిల్దార్ రవి నాయక్,ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి,మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అలేఖ్య, డాక్టర్ కల్పన,సూపర్వైజర్లు సుధాకర్,మండల ఆర్.ఎం.పిలు తదితరులు పాల్గొన్నారు.



# 15 ఏళ్లుగా మౌలిక వసతులు కరవు.. రజకుల కాలనీలో అభివృద్ధి అస్తవ్యస్తం

**నల్లచెరువు ఫిబ్రవరి 05 మనం న్యూస్ :** గత 15 సంవత్సరాలుగా కాపురం ఉంటున్నప్పటికీ రజకుల కాలనీలో కనీస మౌలిక వసతులు కూడా కల్పించకపోవడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు.కాలనీలో ఇప్పటికీ దోబీ ఘాట్ ఏర్పాటు చేయకపోవడం,విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిమెంటు రోడ్లు లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే కాలనీలోని రహదారులన్నీ బురదమయంగా మారుతున్నాయని తెలిపారు.దీంతో పాఠశాలకు వెళ్లే పిల్లలు,వృద్ధులు,మహిళలు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు.అంతేకాక కాలనీలో పాముల బెడద అధికంగా ఉండటంతో ప్రాణభయం మధ్య జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గురువారం పట్టపగలు పాములు ఇళ్ల మధ్యలోకి వచ్చాయని భయాందోళనలు బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని వాపోయారు.ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్ల కోసం తమ వద్దకు వచ్చే నేతలు, ఎన్నికలు ముగిసిన తర్వాత మాత్రం తమ సమస్యలను విస్మరిస్తున్నారని ఆరోపించారు.

తక్షణమే కాలనీలో దోబీ ఘాట్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించి, సిమెంటు రోడ్లు నిర్మించాలని రజకులు కోరుతున్నారు.తమ గోడును ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు గుర్తించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె.సి. వెంకటనారాయణ, ఎర్రగుడి ప్రభాకర, శ్రీరాములు,గణేష్, సాయి కిరణ్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.



# పదోన్నతపై వెళుతున్న ఏఏఓని ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ

**పుట్టపర్తి ఫిబ్రవరి 5 మనం న్యూస్:** పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ. ఏ ఓ గా పనిచేస్తూ ఏ.వోగా పదోన్నపై కడపకు బదిలీపై వెళుతున్న ఏవో సుజాత ని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఘనంగా సత్కరించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ఏవో సుజాత అడ్మినిస్ట్రేటివ్ పరంగా బాగా పనిచేశారని, పదోన్నతి పై వెళుతున్న ఏవో గారు అక్కడ కూడా బాగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఏవో సుజాత మాట్లాడుతూ... తాను నాలుగు సంవత్సరాల కాలం ఇక్కడ పి విధులు నిర్వహించానని , తోటి సిబ్బంది అందరూ ఒక కుటుంబంలో సహకరించారని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు సిఐలు, డిపిఓ సిబ్బంది ఏవో గారి సేవలను కొనియాడారు . అనంతరం ఏ వో గారిని జిల్లా ఎస్పీ మెమొంటోను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి ఇందిరా, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి ,సూపర్డెంట్లు సరస్వతి, ఎస్బి సి ఐ వెంకటేశ్వర్లు, సిఐలు, శ్రీనివాసులు లక్ష్మీకాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆర్ ఐ లు వలి మహేష్, రవికుమార్, ఆర్ఎస్ఐలు , ఎస్బి,డిపిఓ , ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



# కదిరిలో ఏసీబీ దాడులు

## - రూ 15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి

**కదిరి రూరల్ ఫిబ్రవరి 5 మనం న్యూస్:** పట్టణంలోని బీసీ వెల్ఫేర్ కార్యాలయం నందు గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లా ఏసీబీ డిఎస్పి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు చేసి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి గుర్రం బాలాజీని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు డిఎస్పి ప్రసాద్ రెడ్డి తెలిపారు పాత బిల్లుల మంజూరు కోసం హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ దగ్గర నుంచిరూ 15వేలు లంచం తీసుకుంటూ పట్టుబడి నట్లు ఆయన తెలిపారు ఈ దాడులలో ఏసీబీ సీఐ హమీద్ ఖాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బుక్కపట్నం తహాశీల్దారు కార్యాలయం ఆకస్మిక తనిఖీ

## - జేసీ మౌర్య భరద్వాజ్....

**బుక్కపట్నం ఫిబ్రవరి 5 మనం న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బుక్కపట్నం తహాశీల్దారు కార్యాలయాన్ని ను తనిఖీ చేసారు ఈ సందర్భంగా వెబ్ లాండ్ అడంగల్ లో క్లయామ్ చేయని భూమి ఇతరులు, పట్టాదారు, మిగులు భర్నీములు వంటి వివరాలు అడంగల్ లో 12,13 కాలమ్స్ లో గతంలో నమోదు అయినాయి. వాటిని గ్రామ సభలు నిర్వహించి రైతులనుండి సదరు భూములకు చెందిన డాక్యుమెంట్స్ సమర్పించ వలెను, మరియు ఈ సి, ఆర్ హెచ్, మరియు కార్యాలయం లోని రికార్డులను పరిశీలించి, భూమి అనుభవం ప్రక్క రైతుల నుండి స్టేట్ మెంట్ తీసుకొన బడును. మరియు వాటిని పరిశీలన చేసి వెబ్ లాండ్ అడంగల్ నందు ముటేషన్ ఉచితంగా చేయబడును. రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించికోవాల్సినదిగ సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు.ఈ కార్యక్రమములో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ ,తహాశీల్దార్ కే. నరసింహులు, సర్వేయర్ అంజన, షేక్షావలి ఈడీయం , విఆర్ఓ పాల్గొన్నారు.






# గుండె జబ్బుకు 70,000 విలువచేసే ఇంజక్షన్ ఫ్రీ....

## - డాక్టర్ రోహి నాథ్

**సింగనమల ఫిబ్రవరి 5 మనం న్యూస్:** శింగనమల జనజ హాస్పిటల్ చైర్మన్ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాలతో శింగనమల ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెపోటు ఉచిత అత్యవసర చికిత్సలు రూ.70 వేల ఖరీదైన టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ ఉచితం -- ప్రజలకు వైద్యాధికారి డా. రోహినాథ్ కీలక సూచనలు శింగనమల మండల కేంద్రం ప్రజల ఆరోగ్య రక్షణే ప్రధాన లక్ష్యంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు శింగనమల ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెపోటు అత్యవసర చికిత్సా సదుపాయాలను బలోపేతం చేసినట్లు వైద్యాధికారి డా. రోహినాథ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. గుండెపోటు సమయంలో ప్రాణాలను కాపాడే టెనెక్టెప్లేస్ (ుచీఖక్రూా) 40 ఎస్త్ర క్లాట్ బస్టర్ ఇంజెక్షన్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ ఇంజెక్షన్ ధర సుమారు రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు ఉంటుందని, అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఛాతి నొప్పి, ఎడమ చేతికి లేదా మెడకు వ్యాపించే నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక చెమటలు, వాంతులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి రావాలని సూచించారు. ప్రారంభ గంటల్లో చికిత్స అందితే ప్రాణాపాయం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటల అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు గుండె నొప్పిని నిర్లక్ష్యం చేయకండి... వెంటనే సింగనమల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందండి అని డా. రోహినాథ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను వినియోగించుకోవాలని కోరారు.



# కోడిగేనహళ్లి సచివాలయం-2 లో అధికారుల తనిఖీ

**పరిగి (మనం న్యూస్) ఫిబ్రవరి 05:** పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలం కోడిగేనహళ్లి గ్రామ సచివాలయం--2లో అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు నమోదు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రగతి, కోడిగేనహళ్లి లేఔట్‌లో ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన స్టేజ్ కన్వర్షన్ ప్రక్రియ, సిబ్బంది మూవ్మెంట్ రిజిస్టర్ నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. తనిఖీల అనంతరం సిబ్బందికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ హసీనా సుల్తానా వాట్సాప్ గవర్నన్స్ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని, రెవెన్యూ సహా ఇతర ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిజిటల్ అసిస్టెంట్‌కు సూచించారు. అలాగే సచివాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చిన గ్రామస్తులతో అధికారులు మాట్లాడి, సిబ్బంది పనితీరు, సేవల అందుబాటు, స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందేలా సిబ్బంది పనిచేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హసీనా సుల్తానా రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**నల్లచెరువు ఫిబ్రవరి 05 మనం న్యూస్ :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని సిపిఎం పార్టీ కమిటీ డిమాండ్ చేసింది. ఈమెకు గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రవి నాయక్ కు సిపిఎం మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఉపాధికి భరోసా ఇచ్చే ఉపాధి హామీ పథకానికి పేరు మార్పు చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. 2005లో జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో పెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో జి రామ్ జి పేరు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు.పథకాన్ని నీరుగార్చే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం పేరు మార్పుల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు.నిజాయితీగా వ్యవహరించాలంటే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధుల కొరత లేకుండా తగినంత నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కానీ పేర్లు మార్చుకుంటూ నిధులు కోత విధించడం ద్వారా నిరుపేద వ్యవసాయ కూలీల జీవనోపాధిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు.ఇకనైనా కేంద్ర ప్రభుత్వం పేరు మార్పులు మానేసి, ఉన్న పథకాలను సక్రమంగా అమలు చేయాలని, లేనిపక్షంలో కూలీలతో కలిసి ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, శ్రీరాములు, రైతు కూలీలు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.



# శివాలయం గోపురం కలశం కోసం భక్తులు ఆర్థిక వితరణ





**కుందుర్పి,. ఫిబ్రవరి 5, మనంన్యూస్:** కుందుర్పి గ్రామంలో భద్ర కుంట సమీపంలో అతి పురాతనమైన గుమ్మటం శివాలయం వెలిసింది. ఈ క్రమంలోనే ఆలయ గోపురం కలశం కోసం అనేక మంది భక్తులు రూ, 45,500లును ఆలయ కమిటీ సభ్యులు కె, రామాంజినేయులుకు ఆర్థిక వితరణ చేసి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఆలయ కలశం కోసం అడిగిన వెంటనే దాతృత్వం స్వభావంతో ఆర్థికం సహాయం అందించిన దాతలుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ కలశం కోసం ఆలయ అభివృద్ధి కోసం వితరణ చేసిన దాతలు అందరికీ ఆ శివుడి ఆశ్వీరదం వుండాలని కోరారు. వితరణ చేసిన దాతలు మరిన్ని వివరాల్లోకి వెళితే ఇలా. కుందుర్పి గ్రామ సర్పంచ్, ప్రథమ పౌరురాలు, కె మారుతేశ్వర రామమూర్తి,రూ, 5,000, లును ఎస్ ,నాగరాజు రూ,5,000లును ఎస్ ,బాలకృష్ణ రూ, 4,000 లును గోపాలప్ప 2,000, లు ,కె, రాజన్న రూ, 2000, లుఎల్, హనుమంతప్ప రూ,2,000లు పవన్ రూ,2,000 లు ఈరన్న, వెయ్యి రూపాయలు, నల్లప్పయ్య లక్ష్మణమూర్తి ,రూ,1000లు, ఎల్, శ్రీనివాసులు రూ,1000లు కే ,గంగన్న రూ,1000లు కుందన్ రూ,1000లు పి ,తిమ్మప్ప రూ, 1000లు ఎన్,శేఖర రూ,1000లును వితరణ చేశారు. ఏ ,రాధాకృష్ణ, రూ,500లును లోకేష్, రామంజి ,రమేషు, కవితమ్మ ,దాసరి రంగ, నాగరాజు, కే, గోపాల్, కే, మహేష్ లువీరు స్వామివారి కోసం వితరణ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఆలయం అత్యంత సుందరంగా తీర్చిదిద్దడానికి భక్తులు దాతలు వితరణతోనే సాధ్యమైంది అన్నారు. ఏ ప్రభుత్వము ఎవరో అధికారులు వచ్చి ఏదో చేస్తారు అని నినాదాన్ని వీడే, స్థానికంగా భక్తులు శక్తి కొలది భక్తి భావం కలవారు ఆర్థిక సాయం చేయడం దాతలను కమిటీ సభ్యులు వారు హర్షించి అభినందించారు. గోపర కలశం 5:30 అడుగులు పొడవు , 28 అడుగుల వెడల్పుతో నాణ్యత ప్రమాణాలు కలిగిన రూ, 60 వేలు రూపాయలతో వ్యయంతో నిర్మితం చేశారు. పరమశివుడిపై భక్తి భావంతో మరెవరైనా వ్యక్తులు ఆర్థిక విధానాన్ని చేయాలని వారు సహాయం చేయవచ్చని కమిటీ సభ్యులు,కె, రామాంజినేయులు,జి,కె,మఠ్రిస్వామి ,బి, కోదండ రాములు ,సినీయర్ జర్నలిస్ట్ లు పిలుపునిచ్చారు. ఆలయం పైకప్పు వర్షం పడితే కానీ ఆ నీరు శివలింగం పైన పడేదని, అయితే భక్తుదులు వివిధ గ్రామాలలో స్వామివారి ఆలయ అభివృద్ధి కోసం లక్షల రూపాయలు వెచ్చించిన విషయం తెలిసింది. అయితే ఆలయాన్ని భవిష్యత్తు తరాల కోసం సుందరమైన ఆలయంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు.

## నేడు మంత్రి సత్యకుమార్ బత్తలపల్లికి రాక



**బత్తలపల్లి, ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడు (శుక్రవారం) బత్తలపల్లికి వస్తున్నట్లు మండల భాజపా కన్వీనర్ ఆకులేటి భాస్కర్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన విబీజీ రామ్ జీ పథకంపై వివరించడానికి మంత్రి సత్యకుమార్ తో పాటు తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పరిటాల శ్రీరామ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు వస్తున్నట్లు వివరించారు. కావున మండలంలోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయానికి విరాళం



**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి:** స్థానిక పట్టణం శ్రీ కంఠపురంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తరపున ఎమ్మెల్యే కార్యదర్శులు వీరయ్య, బాలాజీ చేతుల ఎమ్మెల్యే నివాసంలో రూ.ఒక లక్ష కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగేష్, వెంకటేశ్, కౌన్సిలర్ గిరి, టైలర్ గంగాధర్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ గా మధు నాయక్ బాధ్యతల స్వీకరణ



**గోరంట్ల ఫిబ్రవరి 5 మనం న్యూస్:** గోరంట్ల నూతన తాసిల్దార్ గా మధు నాయక్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు, రెగ్యులర్ తహసిల్దార్ గా పనిచేస్తున్న మారుతి సోమందేపల్లి ఇంచార్జి తహసిల్దార్ గా పనిచేస్తున్నారు,దీంతో గోరంట్ల మండలం జిల్లాలోనే పెద్ద మండలం తో పాటు భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి, దీంతో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న మధు నాయక్ ను గోరంట్ల ఇంచార్జి తహసిల్దార్ గా బదిలీ చేశారు, మారుతి గోరంట్ల ను తప్పించి, సోమందేపల్లి కి రెగ్యులర్ బాధ్యతలు అప్పగించారు,దీంతో మధు నాయక్ బాధ్యతలు చేపట్టారు.

### నూతన తాసిల్దార్ మధు నాయక్ ను సన్మానం చేసిన యువ దళం సభ్యులు...

**గోరంట్ల ఫిబ్రవరి 5 మనం న్యూస్:** గోరంట్ల మండల ఇంచార్జ్ నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ మధు నాయక్ ను గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు లోకేష్ యువ దళం అధ్యక్షులు పచ్చ అశోక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్క రించారు, శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పచ్చ అశోక్ కుమార్, రాజారెడ్డి,ఋషబ దేవుడు, డైరెక్టర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కరించాలని వేలమందితో కదంతొక్కిన ఉపాధ్యాయులు

-5న చలో ఢిల్లీ కార్యక్రమానికి విరివిగా తరలివచ్చిన ఉపాధ్యాయులు.




**కుందుర్పి, ఫిబ్రవరి 4, మనం న్యూస్ :** ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ వద్ద రాష్ట్రం నుంచి 4,000 మంది ఉపాధ్యాయులతో కదం తొక్కారు. మన దేశ రాజధాని న్యూఢిల్లీలో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్ వద్ద డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు విలేఖరితో మాట్లాడారు. సమాజంలో ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పైన గురువారం రోజున ఎఐయప్ టిఓ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ సందర్భంగా పార్లమెంట్ మార్చ్ కు డిల్లీ బుధవారం ఉపాధ్యాయులు చేరుకొన్నారు. ఈక్రమంలోనే యస్టీయు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కె ,క్రిష్ణమూర్తి, అనంతపురం జిల్లా యస్టీయు, కుందుర్పి మండల,జిల్లా నాయకులు రాధాకృష్ణం రాజు, సుబ్బరామప్ప, శివలింగప్ప,తిప్పే స్వామి, చెన్నరాయప్ప జె.క్రిష్ణమూర్తి, రామాంజనేయులు, మంజునాథ చేరిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెట్ నుండి ఇన్ సర్వీస్ టీచర్లకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలిని చెప్పారు. జాతీయ విద్యా విధానంలోని లోపాలను సవరించాలి సూచించారు. యస్ సిఇఆర్టి సిలబస్ కు ప్రాధాన్యత ఇచ్చి మాతృభాషలో బోధన జరగాలిన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో బోధనేతర పనులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల విలీన ప్రక్రియ ఆపాలిని వ్యాఖ్యానించారు. కేజీబీవీ తదితర విద్యాశాఖలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలిని వారు డిమాండ్ చేశారు. తద్వారా ఈ డిమాండ్ల సమస్యలను పరిష్కారం కోరుతూ ఎఐజెఎసిటిఓ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 న చలో ఢిల్లీ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం సంబంధిత శాఖ వారికి వివిధ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మృతి పత్రాన్ని సమర్పించారు. చలో ఢిల్లీ కార్యక్రమం విశేష స్పందించేలా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ మండలాలు నుంచి 4,000లు మంది దాకా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం



**హిందూపురం/లేపాక్షి (మనం న్యూస్) ఫిబ్రవరి 05:** లేపాక్షి దుర్గా వీరభద్ర ఆలయంలో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శివరాత్రి పండుగ సందర్భంగా లేపాక్షిలో అంగరంగ వైభవంగా ముందుకు నడిచే శివపార్వతుల బ్రహ్మరథోత్సవ తాత్కాలిక రథోత్సవ సహాయకులు కమిటీ ఏర్పాటు చేయడం ఉత్స వాలు విజయవంతం చేయ డంపై లేపాక్షి వీరభద్ర ఆలయం ఆవరణంలో శనివారం ఉదయం 11 గంటలకు లేపాక్షి ఆలయావరణంలో సమావేశం నిర్వహిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమనందన్ పేర్కొన్నారు.ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొ నాలని కోరారు .అంతేకాకుండా ఈ ఉత్సవాలలో సహాయకులుగా యు వత పనిచేసే అత్యంత విజయవంతంగా శివరాత్రిని జరుపుకోవా లని తెలిపారు.శివరాత్రి జాగరణ సందర్భంగా ఏర్పాటు చేసే సాంస్కృతిక కళా సాంప్రదాయ కార్యక్రమాలకు స్థానిక కళాకారులకు పెద్దపీట వేయడం జరిగిందని స్థానికంగా పలు కళలను ప్రదర్శించే విద్యార్థి విద్యార్థినీలు ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు తమ పేర్లను ముందుగానే తమ దృష్టికి తీసుకొచ్చి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు.

## గ్రామసభల ద్వారా భూ సమస్యల పరిష్కారం

**నల్లచెరువు ఫిబ్రవరి 05 మనం న్యూస్ :** రీ సర్వే పూర్తైన గ్రామాల్లో భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తహసిల్దార్ రవి నాయక్ స్పష్టం చేశారు.రీ సర్వేలో ఏర్పడిన పొరపాట్ల కారణంగా నష్టపోయిన ప్రతి రైతు సమస్యను గ్రామసభల ద్వారానే పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.గురువారం మండల పరిధిలోని తవలంమర్రి గ్రామ పంచాయతీలో తహసిల్దార్ రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో ఆయన మాట్లాడారు.రీ సర్వే నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు.అర్జీల రూపంలో దరఖాస్తు చేసుకుంటే ఆలస్యం లేకుండా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.రైతులు అపోహలకు లోనుకాకుండా అధికారులను నేరుగా సంప్రదించాలని కోరారు. భూ హక్కుల విషయంలో ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీటీ వెంకటరెడ్డి,ఆర్ఐ లక్ష్మీదేవి, వీఆర్వో సుశీల, వీఆర్ఏ పతి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## రీ--సర్వే 4వ దశ గ్రౌండ్ ట్రూథింగ్ పరిశీలన

### కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లో తప్పులు లేకుండా చర్యలు.

### గ్రౌండ్ ట్రూథింగ్ ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.

**పరిగి (మనం న్యూస్) ఫిబ్రవరి 05.:** రీ--సర్వే 4వ దశ సర్వే కార్యక్రమంలో భాగంగా పరిగి మండలం శిరేకోళం రెవెన్యూ గ్రామ పరిధిలోని జంగాలపల్లి గ్రామ పొలాలలో జరుగుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను తహసిల్దార్ హసీనా సుల్తానా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి హాజరైన రైతులతో అధికారులు మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. గ్రౌండ్ ట్రూథింగ్ దశలో రైతులు తప్పనిసరిగా హాజరుకావాలని, వారి వారి పొలాల గట్లు స్వయంగా చూపించాలని సూచించారు. అలాగే రైతుల ఫోటో, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, చిరునామా, కుల వివరాలను గ్రామ రెవెన్యూ అధికారికి అందజేయాలని తెలిపారు. దీనివల్ల కొత్త పట్టాదారు పాస్‌బుక్ ఎలాంటి తప్పులు లేకుండా జారీ అవుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఇక పట్టాదారు మరణించిన సందర్భాలలో కుటుంబ సభ్యులు రూ.100 రిజిస్ట్రేషన్ ఫీజుతో దరఖాస్తు చేసుకుంటే ఆటోమేటిక్ మ్యూటేషన్ ప్రక్రియ పూర్తవుతుందని, తద్వారా కొత్త పట్టాదారు పాస్‌బుక్ కుటుంబ సభ్యుల పేరుతో జారీ అవుతుందని తహసిల్దార్ హసీనా సుల్తానా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాజులాగా ఆక్రమించుకున్న వారు దొరగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్య

**నంబల పూలకుంట ఫిబ్రవరి 5 మనం న్యూస్:**
మండల కేంద్రం ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వారి పరిధిలో ఉండే ప్రభుత్వం భూములను రాజు లాగాఆక్రమించుకొని దొరలాగా అమ్మకాలతో వారి వ్యవహారం జరుగుతుంది కానీ అర్హత ఉన్నవారు అడిగి ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి అంటే అర్హత ఉన్నవారికి ఆక్రమించుకునే అర్హత లేదు ధనవంతులైన రియల్ ఎస్టేట్ రూపంలో ఆక్రమిస్తే ఏలాంటి చట్టాలు వారికీ వర్తించవు అంటే ఉన్నవాడు దోచుకుంటే దొర, లేనివాడు దోచుకుంటే చట్ట పరమైన చర్యలు ఉంటాయి ,కానీ మండల అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు అనే విషయాన్ని మండల ప్రజలు ఈ విషయం మీద విమర్శలు ఎక్కువగా వినపడుతున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

### - తండ్రి గతంలోనే విద్యుత్ ఘాతంతో మృతి

### - అనాథలైన నలుగురు పిల్లలు

**గుడిబండ ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** మండల పరిధిలోని ముదిగుబ్బ గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మమ్మ అనే మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మదిగుబ్బ గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మమ్మ గ్రామంలో పొలం పనులు. కూలీ నాలి చేసుకొని జీవనం సాగించేది. తనకున్న కొద్దిపాటి పొలంలో చింత చెట్లలోని చింతకా యలను ఇటీవల పీకించుకొని శుభ్రం చేసి గురు వారం తెల్లవారుజామున చింతపండును హిం దూపురం మార్కెట్‌కు తరలించేందుకు ఆటోలో వేసింది. అదే ఆటోలో సదరు లక్ష్మమ్మ కూర్చుని హిందూపురం కు బయలుదేరింది. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున 5:30 గంటల సమయంలో పరిగి చెరువు వెనుక ఆటోలో వెళుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈమె భర్త రాజగోపాల్ గత పది సంవత్సరాల క్రితం విద్యుత్ ఘాతంతో మృతి చెందడం జరిగింది. ఈ లక్ష్మమ్మ రాజగోపాల్ దంపతులకుముగ్గురు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నట్లు సమాచారం. తల్లిదండ్రులు ఇద్దరు వివిధ ప్రమాదాల్లోమృతి చెందడంతో నలుగురు పిల్లలు అనాదుల య్యారు. దీంతో గ్రామంలో విషాద ఛాయాలనుకున్నాయి. గ్రామంలో భార్యాభర్తలు ఇద్దరు గ్రామస్తులతో ఎంతో కలిసిమెలిసి జీవిం చేవారని. వీరిద్దరూ అకాల మృతి చెందడంతో గ్రామంలో అందరూ దీనిపైన చర్చించుకుంటూ విచారణ వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో అనాథగా మిగిలిన ఆ పిల్లలను ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఆదు కోవాలని గ్రామస్తులు కోరారు.

## ఉపాధి హామీ పథకంలో రూ.1,40,000లు అవినీతి

**- -రూ , 33,388 రికవరీ.**

**-రూ,70,500లు అపరాధ రుసుంను పశ్చిమ రోజుల్లోగా చెల్లించాలని పిడి సలీం ఆదేశం**

**-సామాజిక తనిఖీ ప్రజా వేదికలో అవినీతి వెల్లడి**




**కుందుర్పి, ఫిబ్రవరి 3 మనం న్యూస్ ;** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఉపాధి హామీ సిబ్బంది, మొత్తం రూ,1,40,000 రూపాయలును అవినీతికి పాల్పడినట్టు సామాజిక తనిఖీ జిల్లా అధికారులు నీగ్గు తెల్చి బహిర్గతం చేసినట్టు అనంతపురం జిల్లా డామ పిడి, సలీం విజిలెన్స్ అధికారులు వెల్లడించారు. గురువారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో 2024,25, సంవత్సరమునకు సామాజిక తనిఖీ ప్రజావేదిక స్థానిక ఎంపీడీవో ఈ, లక్ష్మీశంకరా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాదాన్ని పథకంలో పలు పథకాల అమలులోను రూ 11 కోట్లు నిధులను వెచ్చినట్టు అధికారులు నివేదికలుచేతను పేర్కొన్నారు. 2026 జనవరి 2నుంచి ఒక నెలరోజుల పాటు ఉపాధి హామీ పనులు పైన ఎస్ఆర్పిలు ఆ కార్యాలయం లో ఆడిట్ తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా విజిలెన్స్ అధికారి, శ్రీనివాసులు అసిస్టెంట్ అధికారి ఫరక్ లు,, కళ్యాణదుర్గం ,ఏపీడి ,సుధాకర్ రెడ్డి, ఎస్ఆర్పి వెంకటేష్ నాయక్ పరమేష్ వినయ్ కుమార్ బొమ్మలు , ఏపీ ఓ మురళి లు పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలచే సిబ్బంది చేత వాటం కారణంగా, మాస్టారులలో కూలీలు పని



చేయకపోయినా పనిచేసినట్టు బోగస్ బిల్లులు పెట్టడంతో రూ,33 ,388 రూపాయలు ను ఈ ప్రజా వేదికలో ఉన్నతాధికారులు రికవరీ చేసుకొన్నారు. పండ్ల మొక్కలు బిల్లులు రైతులకు మంజూరు కావాలంటే రూ, 5,000 రూపాయలు దాకా ఓ టిపి దండుకున్నారని రైతులు విలేకరులకు తెలిపారు. ఓ రైతు ఈ విషయాన్ని విలేఖరులు దృష్టికి తీసుకెళ్లాగా గతంలో ఎంపీడీవో లక్ష్మి శంకర్ దృష్టికి తీసుకెళ్లి రూ,5,000 రూపాయలును ఓ రైతుకు వెనక్కింంచన ఘటనే ఇందుకు తార్కాణంగా చెప్పవచ్చున్నారు. తద్వారా వీరికి అవినీతికి పాల్పడినట్టు జిల్లా అధికారులు గుర్తించడంతోను. దీనికి తోడు ఉపాధి సిబ్బందికి రూ, 70,500 అదనంగా రుసుము చెల్లించాలని జిల్లా పిడి సలీం కోరారు. ఈ అపరాధ రుసుమును పశ్చిమ రోజుల్లోగా సిబ్బంది చెల్లించాలని పిడి ఆదేశించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న ఉపాధి పథకంలో అవినీతి చోటు చేసుకోకుండా జీరో అవినీతిని అరికట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమన్నారు. భవిష్యత్తులో ఆదిత్యగా సిబ్బంది పయనించాలన్నారు. ఉపాధి హామీ పథకం లక్ష్యాన్ని చేదించాలని ఏపీఓ ,ఎంపిడిఓ టీఏ,ఎఫ్ఏలకు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ సిబ్బంది విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా జవాబుదారితనం పారదర్శకంగా వ్యవహరించేలా మి పనీతీరు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 13 గ్రామ పంచాయతీల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

### అక్షర సేద్యానికి అండగా.. నెల జీతం విరాళంగా ఇచ్చి

## మాతృభూమి రుణం తీర్చుకున్న కానిస్టేబుల్ షేక్ ఖాసిం సాబ్

**సెట్టూరు ఫిబ్రవరి 5 మనం న్యూస్ :** తాను పుట్టిన ఊరు, చదువుకున్న బడి బాగుండాలని ఆశించే వారు చాలామంది ఉంటారు. కానీ, ఆ ఆశను ఆచరణలో చూపిస్తూ తన ఉదారతను చాటుకున్నారు రాయదుర్గం పట్టణ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న..మాకొడికి గ్రామానికి చెందిన షేక్ ఖాసీం సాబ్ . మాకొడికి గ్రామానికి చెందిన ఖాసీం సాబ్ తన గ్రామంలోని ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తన కష్టార్జితమైన ఒక నెల పూర్తి జీతం రూ. 45,000/- ను పాఠశాల అభివృద్ధి కమిటీకి విరాళంగా అందజేశారు. ఖైదీల కంటే.. విద్యార్థులే ముఖ్యం శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం బిజీగా ఉండే ఖాసీం సాబ్, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మెరుగైన వసతులు అందాలన్న ఉద్దేశంతో ఈ విరాళం ప్రకటించారు."నేను చదువుకున్న బడి నాకు జీవనోపాధిని ఇచ్చింది. ఇప్పుడు ఆ బడికి నా వంతు సహాయం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను," అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామస్తుల హర్షం ఒక సామాన్య కానిస్టేబుల్ హోదాలో ఉంటూ, దాదాపు తన నెల జీతాన్నంతా బడి కోసం ధారపోయడం మాకొడికి గ్రామస్తులను ఆశ్చర్యానికి, ఆనందానికి గురిచేసింది.



ఆయన చూపిన ఈ చొరవతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అభినందనల వెల్లువ:ఖాతాలో డబ్బులు వేసుకోవడం కంటే, పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు చేయడమే మిన్న అని నిరూపించిన ఖాసీం సాబ్ గారిని పోలీస్ శాఖ ఉన్నతాధికారులు మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈయన స్ఫూర్తితో మరికొందరు దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరుకుంటున్నారు.



## రావుల చెరువుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ రాక

**ఎన్డీఏ కూటమి నేతల సమక్షంలో పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ**

**ధర్మవరం, ఫిబ్రవరి 5, మనంన్యూస్ :** ధర్మవరం రూరల్ మండలం రావులచెరువు గ్రామంలో ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించ నున్న పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులు, నాయ కులు సమన్వయంతో పని చేయాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో, సభా ఏర్పాట్లను హరీష్ బాబు గురు వారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మవరం రూరల్ మండల ఎంఆర్ఓ సురేష్‌తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ నిర్వహణకు అవసరమైన



మౌలిక సదుపాయాలు, వేదిక ఏర్పాటు, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ ఏర్పాట్లు వంటి అంశాలపై సమగ్రంగా చర్చిం చారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండాముందస్తుచర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, మహిళ లు, రైతులు సౌకర్యవంతంగా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని హరీష్‌బాబు అధికారులకుసూచించారు. కార్యక్రమం ప్రశాంతంగా, క్రమబద్ధంగా, విజయవంతం గా జరిగేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా అమలు చేయాలని తెలిపారు. పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం రైతులకుభరోసాకల్పించే కీలకమైన కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. అధికారులు, నా యకులు సమిష్టిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్ర, పోతుకుంట రాజు, లక్ష్మీనారాయణ, నేలకోట రాము, నేలకోట తండా చిరు, టీడీపీ నాయకులు చెన్నారెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.